# తెలంగాణ కెరటం

TELANGANA KERATAM

తెలుగు దిన పత్రిక

TELUGU DAILY NEWS PAPER

తెలంగాణ, సంపుటి:3 సంచిక:349 గురువారం 10-10-2024 పేజీలు:12, వెల:3-

PUBLISHED FROM Hyderabad, Nalgonda, Karim Nagar, Warangal, Khammam,Vijayawada,Vishakhapatnam, Tirupathi


## మా తొలి ప్రాధాన్యం కాశ్మీర్‌కు రాష్ట్ర హోదానే

అధికారం చేపట్టగానే దీనిపైనే తీర్మానిస్తాం

కాబోయే సిఎం ఒమర్ అబ్దుల్లా ప్రకటన



## వరదసాయంపై చర్చకు రండి



నిజాలేంటో మీకు స్వయంగా వివరిస్తా

ఇష్టం వచ్చినట్లుగా ఆరోపణలు మానండి

వైసిపికి హోంమంత్రి అనిత ఘాటు హెచ్చరిక


విజయవాడ,**తెలంగాణ కెరటం** వరద సహాయానికి సంబంధించి సాక్షి పత్రికలో వచ్చిన వార్తలపై హోంమంత్రి వంగలపూడి అనిత తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. వరద సహాయంపై సాక్షి పత్రికలో ఇష్టం వచ్చినట్లు వార్తలు రాస్తున్నారని మండిపడ్డారు. బుధవారం మీడియాతో మాట్లాడుతూ.. వరద సాయంపై చర్చకు రావాలంటూ వైసీపీకి హోంమంత్రి సవాల్ విసిరారు. సొంత పత్రికల్లో కాదు ఫేస్ టు ఫేస్ కూర్చుందామని ఛాలెంజ్ చేశారు. వరద సాయంపై చర్చించడానికి మేం సిద్ధం.. వైసీపీ నుంచి చర్చకు ఎవరైనా వస్తారా..? ఎన్టీఆర్ జిల్లాలో రూ. 92 కోట్లు మాత్రమే ఆహారం కోసం ఖర్చు చేశాం. వరద సాయం కింద ఎన్టీఆర్ జిల్లాకు విడుదల చేసిందే

- మిగతా 2లో పేజీలో

## గ్రూప్-1 మెయిన్స్ షెడ్యూల్ విడుదల

21 నుంచి 27 వరకు మెయిన్ పరీక్షలు

మధ్యాహ్నం 2 నుంచి 5 వరకు నిర్వహణ



## కొలువుల కోసమే ప్రత్యేక తెలంగాణ పోరాటం

- దానినే విస్మరించిన గత ప్రభుత్వం
- డిఎస్సీని అడ్డుకునేందుకు అనేక యత్నాలు
- ఎల్బీ స్టేడియం కార్యక్రమంలో భట



మిగతా 2లో




హైదరాబాద్,**తెలంగాణ కెరటం**

కొలువుల కోసమే ప్రత్యేక తెలంగాణ పోరాటం జరిగిందని.. అయినా, గత ప్రభుత్వం ఉద్యోగాల భర్తీపై ఎలాంటి చర్య తీసుకోలేదని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క విమర్శించారు. దశాబ్ద కాలం డీఎస్సీ గురించి ఆలోచన చేయలేదని ఆక్షేపించారు. పేదలకు నాణ్యమైన విద్య అందించా లనే తపనతోనే టీచర్ పోస్టులు భర్తీ చేసినట్లు తెలిపారు

## ఆర్‌బిఐ కీలక వడ్డీరేట్లు యదాతథం

- రెపోరేటు తగ్గింపునకు ఆర్‌బిఐ విముఖం
- విశ్లేషకుల అంచనాలకు అనుగుణంగానే నిర్ణయాలు
- వివరాలు వెల్లడించిన ర గవర్నర్ శక్తికాంత్ దాస్



మిగతా 2లో

ముంబై,**తెలంగాణ కెరటం**

విశ్లేషకుల అంచనాలకు అనుగుణంగానే రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా కీలక వడ్డీ రేట్లను యథాతథంగా కొనసాగించింది. ఆర్‌బీఐ ద్రవ్య పరపతి విధాన కమిటీ సమావేశ నిర్ణయాలను గవర్నర్ శక్తికాంత దాస్ బుధవారం ప్రకటించారు. రెపో రేటును 6.5 శాతం వద్ద కొనసాగిస్తున్నట్లు వెల్లడించారు. 2023 ఫిబ్రవరి నుంచి కేంద్ర బ్యాంకు ఈ రేటును ఇలాగే కొనసాగిస్తూ వస్తోంది. ఎలాంటి మార్పు చేయకపోవడం వరుసగా ఇది పదోసారి. 2024-25లో వాస్తవ జీడీపీ వృద్ధిరేటు అంచనా 7.2 శాతం. రెండో త్రైమాసికంలో 7

## పండగ పండగా లేకుండా పోయింది

యూపిలోనే అనుకుంటే..తెలంగాణలోనూ బుల్డోజర్లు

రేవంత్ సర్కార్‌పై కెటిఆర్ విమర్శలు




హైదరాబాద్ **తెలంగాణ కెరటం**

రాష్ట్రంలో బతుకమ్మ బతుకమ్మ లాగా లేదు.. దసరా దసరా లాగా లేదు.. ఈ పండుగల వేళ బుల్డోజర్లతో భయానక వాతావరణం సృష్టించారని రేవంత్ రెడ్డి సర్కార్‌పై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ నిప్పులు చెరిగారు. కాంగ్రెస్ సీనియర్ లీడర్ మహమ్మద్ అలావుద్దీన్ పటేల్ సహా ఆయన అనుచరులు తెలంగాణ భవన్‌లో కేటీఆర్ సమక్షంలో గులాబీ కండువా కప్పుకున్నారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రజలందరికీ బతుకమ్మ, దసరా శుభాకాంక్షలు. ఇప్పుడు కేసీఆర్ ముఖ్యమంత్రిగా ఉంటే ఇప్పటికే రైతుల ఖాతాల్లోకి పైసలు, ఆడబిడ్డలకు బతుకమ్మ చీరలు వచ్చేవి. ఈ సారి పండుగ పండుగ మాదిరిగా లేకుండా

మిగతా 2లో

## సమాజానికి సమర్థులైన పౌరులను అందించండి

- వారిని తీర్చి దిద్దే బాధ్యత టీచర్లుగా మీపైనే ఉంది
- సమాజంలో బడులే కీలక భూమిక పోషించాలి
- కొలివి దయ్యాన్ని నమ్ముకోవడం వల్లనే ఉద్యోగాలు రాలే
- ప్రభుత్వ పాఠశాలల పనితీరు మెరుగు పర్చేలా చర్యలు
- డిఎస్సీ నియామక పత్రాల అందచేతలో సిఎం రేవంత్

మిగతా 2వ పేజీలో





హైదరాబాద్,**తెలంగాణ కెరటం**

సమర్థులైన పౌరులను తీర్చిదిద్దే బాధ్యత కొత్తగా ఉద్యోగాల్లో చేరుతున్న టీచర్లపైనే ఉందని, పాఠశాలలు అందుకు వేదిక కావాలని సిఎం రేవంత్ రెడ్డి పిలుపునిచ్చారు. మీకు వచ్చిన ఈ బాధ్యతను సమర్థంగా ఉపయోగించి సమాజానికి మంచి పౌరులను అందించాలన్నారు. కెసిఆర్ ఇంట్లో ఉద్యోగాలు ఊడగొట్టడం వల్లనే ఇవాళ తెలంగాణలో కొలువుల జాతర సాగుతోందన్నారు. డీఎస్సీ విజేతలను చూస్తే దసరా పండుగ ముందే వచ్చినట్లు అనిపిస్తోందని తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. టీచర్లే తెలంగాణ వారధులు.. నిర్మాతలని, పేద విద్యార్థులను ఉత్తమంగా తీర్చిదిద్దే బాధ్యత వారిపైనే ఉందని తెలిపారు. హైదరాబాద్ ఎల్బీ స్టేడియంలో డీఎస్సీ విజేతలకు ఉద్యోగ నియామక పత్రాలను సిఎం రేవంత్ స్వయంగా అందజేసారు. ఈ కార్యక్రమంలో సీఎం రేవంత్

# సమర్థులైన పౌరులను అందించండి

(మొదటి పేజీ (తరువాయి)

మాట్లాడుతూ కొత్త టీచర్లకు కీలక సూచనలు చేశారు. తెలంగాణలో 30వేల పాఠశాలలు ఉంటే.. 24లక్షల మంది విద్యార్థులు చదువుతున్నారు. ప్రైవేటు యాజమాన్యంలో 10 వేల పాఠశాలలు ఉంటే 34లక్షల మంది విద్యార్థులు చదువుతున్నారు. ప్రైవేటులో మీకంటే ఎక్కువ చదువుకున్నవారు, మీకన్నా గొప్ప వ్యక్తులు, అనుభవం ఉన్నవారు బోధిస్తున్నారా? అని ప్రశ్నించారు. ప్రభుత్వ బడికి వెళ్లడమంటేనే గ్రామాల్లో సైతం నామోషీగా భావిస్తున్నారు. ఉపాధి హామీ కూలికి పోయిన వారు కూడా తాము తిన్నా తినకపోయినా, పుస్తెలు అమ్మి అయినా తమ పిల్లలను ప్రైవేటు బడి, కాన్వెంట్‌కు పంపాలనుకుంటున్నారు. ప్రభుత్వ పాఠశాలకు పంపాలంటే.. ఎందుకు ఇబ్బందిపడుతున్నారో ఆలోచించండి. మీకు ఏ సమస్య ఉన్నా పరిష్కరించే బాధ్యత నేను తీసుకుంటా.. కానీ, విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దేం దుకు మీరు కృషిచేయండని సూచించారు. నిరుపేదలు బంగారం అమ్మి ప్రైవేటు పాఠశాలలకు పిల్లల్ని పంపే పరిస్థితి మారాలని సీఎం రేవంత్ రెడ్డి ఆకాంక్షించారు. కొత్తగా నియమితులైన ప్రభుత్వ ఉపాధ్యాయులే ఈ పరిస్థితికి కారణాలను అన్వేషించాలన్నారు. తెలంగాణ బిడ్డలకు నాణ్యమైన విద్యనందించడంతో పాటు వారిని భవిష్యత్తులో డాక్టర్లుగా, లాయర్లు, ఇంజనీర్లు, సైంటిస్టులు, ఐఏఎస్, ఐపీఎస్‌లు, ప్రజాప్రతినిధులుగా



తీర్చిదిద్దాల్సిన బాధ్యత మీదే. నేను ప్రభుత్వ బడిలో చదువుకున్నా.. సీఎం అయ్యాను. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, కేశవరావు, కోదండరాం వంటి ఎందరో ప్రభుత్వ బడిలోనే చదివారు. కార్పొరేట్ బడిలో చదువుకోలేదు. మీలాంటి టీచర్లు చెప్పిన చదువుతోనే ఈ స్థాయికి వచ్చాం. గతంలో నోటిఫికేషన్ ఇచ్చిన రెండేళ్లకు నియామక ప్రక్రియ పూర్తి చేశారు. గత ప్రభుత్వం నిరుద్యోగుల సమస్యలు తీర్చలేదు. యువతకు ఉద్యోగాలు రావాలంటే.. కేసీఆర్, కేటీఆర్, హరీశ్‌రావు, కవిత ఉద్యోగాలు ఊడాలని గతంలో చెప్పాను. కాంగ్రెస్ ప్రభుత్వం రావాలని నిరుద్యోగులు బాధ్యత తీసుకున్నారు. 90 రోజుల్లో 30వేల కొలువులు భర్తీ చేసి నియామక పత్రాలు అందజేశాం. 65 రోజుల్లో డీఎస్సీ నియామక ప్రక్రియ పూర్తి చేశాం అని వివరించారు. రాష్ట్ర పునర్నిర్మాణంలో ప్రభుత్వ బడుల పాత్ర కీలకం. డీఎస్సీ నోటిఫికేషన్ అడ్డుకోవాలని కొరివి దెయ్యాలు యత్నించాయి. కేసులు వేసి డీఎస్సీ నోటిఫికేషన్ అడ్డుకోవడానికి కుట్రలు చేశారు. రాష్ట్ర పునర్నిర్మాణంలో భవిష్యత్తు తరాలకు టీచర్లు ఆదర్శంగా మారబోతున్నారు. డీఎస్సీ విజేతల సంతోషాన్ని చూసి కొందరు కళ్లల్లో కారం పెట్టుకొంటారు. ఎంపీగా కవిత ఓడిపోగానే కేసీఆర్ ఎమ్మెల్సీ పదవి ఇచ్చారు. పేదల గురించి ఆలోచించలేదు గానీ.. కుమార్తెకు మాత్రం 6 నెలల్లో ఎమ్మెల్సీ పదవి ఇచ్చారు. పేదల మేలు కోసం విశ్రాంతి తీసుకోకుండా శ్రమిస్తున్నాం. బాధ్యత కలిగిన ప్రతిపక్షంగా సలహాలు, సూచనలు ఇవ్వాలి. తెలంగాణ సమాజంపై బీఆర్‌ఎస్‌కు ఎందుకంత కోపం? ఏడు లోక్‌సభ స్థానాల్లో బీఆర్‌ఎస్‌కు డిపాజిట్లు పోయాయి. రాష్ట్రాన్ని అభివృద్ధి చేయాలని ప్రజలు మాకు అధికారం ఇచ్చారు. మా ప్రభుత్వాన్ని పడగొడతామని బీఆర్‌ఎస్ అంటోంది.. నైపుణ్యాలు పెంపొందించేందుకు యంగ్ ఇండియా స్కిల్ వర్సిటీని ప్రారంభించాం. స్కిల్ వర్సిటీ ద్వారా సాంకేతిక నైపుణ్యం అందిస్తున్నాం. ఒలింపిక్స్ వేదికల్లో దేశం పరిస్థితి ఏంటో చూశాం. నాలుగు కోట్లు జనాభా ఉన్న దక్షిణ కొరియాకు ఒలింపిక్స్‌లో 32 పతకాలు వస్తే.. 140 కోట్ల జనాభా ఉన్న భారత్‌కు ఆ తరహాలో ఒలింపిక్స్‌లో ఎందుకు పతకాలు రాలేదు? తెలంగాణ యువత మత్తుకు బానిసలయ్యారు. -లథెట్లకు బంగారు పత కాలు రావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో డిప్యూటి సిఎం మల్లు భట్టి విక్రమార్క, మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, సీతక్క, పొన్నం ప్రభాకర్, సిఎస్ శాంతికుమారి, ఆచార్య కోదండరామ్ తదితరులు పాల్గొన్నారు.

# కొలువుల కోసమే ప్రత్యేక తెలంగాణ పోరాటం



. పాఠశాలల్లో మౌలిక వసతులు మెరుగుపరిచేందుకు ప్రత్యేక చొరవ తీసుకున్నా మన్నారు. ప్రతిపక్షం డీఎస్సీపై ఎన్ని కుటిల ప్రయత్నాలు చేసినా, ఆటంకాలు సృష్టించినా అనుకున్న సమయానికి డీఎస్సీ పక్రియను పూర్తి చేశామన్నారు. హైదరాబాద్‌లోని ఎల్బీ స్టేడియంలో టీచర్లకు ఉద్యోగ నియామక పత్రాలు అందజేత కార్యక్రమంలో భట్టి మాట్లాడారు. ఏళ్ల తరబడి పదోన్నతులు, బదిలీల్లేక టీచర్లు ఇబ్బందులు పడ్డారు. మా ప్రభుత్వం రాగానే టీచర్ల పదోన్నతులు, బదిలీలు పూర్తి చేసింది. డీఎస్సీపై ప్రతిపక్షం చాలా కుటిల ప్రయత్నాలు చేసింది. అయినా.. డీఎస్సీ పక్రియ ఆగలేదని అన్నారు. మరోవైపు, రాష్ట్రంలో 10వేల మందికి పైగా అభ్యర్థులకు నియామక పత్రాలు అందజేయనున్నారు. ఈ ఏడాది ఫిబ్రవరిలో 11,062 పోస్టుల భర్తీకి ప్రభుత్వం శ్రీకారం చుట్టిన విషయం తెలిసిందే. కేవలం ఏడు నెలల్లోనే మెగా డీఎస్సీ పక్రియను రేవంత్ సర్కార్ పూర్తి చేసింది. డీఎస్సీ పరీక్షలకు 2.46లక్షల మంది అభ్యర్థులు హాజరయ్యారు. బ్యాక్‌లాగ్ పోస్టులు మిగిలిపోకుండా మొత్తం పక్రియను ప్రభుత్వం పూర్తి చేసింది. మొత్తం 2,515 స్కూల్ అసిస్టెంట్లు, 685 భాషా పండితులు, 6277 ఎస్‌జీటీ, 145 పీఈటీ, 103 స్పెషల్ ఎడ్యుకేటర్ల పోస్టులు, 281 ఎస్జీటీ స్పెషల్ ఎడ్యుకేషన్ పోస్టులను భర్తీ చేశారు. అత్యధికంగా హైదరాబాద్ జిల్లా నుంచి 761మంది, అత్యల్పంగా పెద్దపల్లి జిల్లా నుంచి 82మందినియామక పత్రాలు అందుకోనున్నారు. కోర్టు కేసులు, ఇతర సమస్యలతో 1056 పోస్టుల భర్తీ పక్రియ పెండింగ్‌లో ఉందని వివరించారు. తమ ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు అమలు చేస్తున్నామని అన్నారు.

# పండగ పండగా లేకుండా పోయింది




(మొదటి పేజీ (తరువాయి)

పోయింది. రాష్ట్రంలో పండుగ జరుపుకునే పరిస్థితి లేకుండా భయానక వాతావారణం సృష్టించారు. వరంగల్‌లో ఓ ఎమ్మార్వో బతుకమ్మ ఘాట్ చూసేందుకు వెళితే ఇళ్లు కూలగొట్టేందుకు వచ్చారనుకొని వాళ్లను స్థానికులు తరమికొట్టారు. అలా ఉంది రాష్ట్రంలో పరిస్థితి అని కేటీఆర్ తెలిపారు. యూపీలోనే బుల్డోజర్ సీఎం ఉన్నాడుకున్నాం. కానీ మన తెలంగాణలో కూడా ఇప్పుడు అలాంటి బుల్డోజర్ సంస్కృతిని తీసుకొచ్చారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న ఆఘాయిత్యాలను చూసి ప్రతి ఒక్కరూ కేసీఆర్‌ను తలచుకుంటున్నారు.

అరచేతిలో వైకుంఠం చూపించి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చింది. కానీ పది నెలల వాళ్ల పాలనలో అన్ని వర్గాలు అసంతృప్తితో ఉన్నాయి. డిసెంబర్ 9 సోనియా గాంధీ బర్త్ డే రోజునే 2 లక్షలు రుణమాఫీ చేస్తామని రాహుల్ గాంధీ స్వయంగా హామీ ఇచ్చారు. కానీ ఆ హామీ అమలు కాలేదని కేటీఆర్ గుర్తు చేశారు.

# 'ఆ ఈవీఎంలపై అనుమానాలున్నాయ్'

## – ఈసీకి కాంగ్రెస్ ఫిర్యాదు




దిల్లీ: హరియాణా అసెంబ్లీ ఎన్నికల ఫలితాల లెక్కింపు సందర్భంగా కొన్ని ఈవీఎంలలో వ్యత్యాసాలను గుర్తించాలని, వాటిపై దర్యాప్తు జరపాలని కాంగ్రెస్ డిమాండ్ చేసింది. అటువంటి ఈవీఎంలను సీల్ చేసి దర్యాప్తు సమయంలో వాటిని భద్రపరచాలని పేర్కొంది. ఈ మేరకు ఎన్నికల సంఘం ఉన్నతాధికారులతో కాంగ్రెస్ ప్రతినిధుల బృందం సమావేశమైంది. హరియాణాలో వివిధ నియోజకవర్గాల్లో వచ్చిన పలు ఫిర్యాదులను ఈసీకి కాంగ్రెస్ నేతలు విన్నవించారు. ముఖ్యంగా కొన్ని ఈవీఎంలు 90శాతం బ్యాటరీతో ఉండగా.. మరికొన్ని 60 నుంచి 70శాతం ఉండటాన్ని ఈసీ దృష్టికి తీసుకెళ్లారు. వీటిలో వ్యత్యాసాలున్నాయని అనుమానం వ్యక్తం చేస్తూ.. వీటిపై దర్యాప్తు చేపట్టాలని కోరుతూ ఎన్నికల సంఘానికి కాంగ్రెస్ బృందం ఫిర్యాదు పత్రాలు అందజేసింది.

# ఆర్‌బిఐ కీలక వడ్డీరేట్లు యదాతథం

(మొదటి పేజీ (తరువాయి)

శాతం, మూడు, నాలుగో త్రైమాసికంలో 7.4శాతంగా ఉండే అవకాశం. 2025-26 ఆర్థిక సంవత రం తొలి క్వార్టర్‌లో 7.3శాతంగా వృద్ధి రేటు అంచనా వేసింది. మెరుగైన వర్షపాతం నమోదు, సరిపడా నిల్వలతో ఈ ఏడాది చివరికి ఆహార ద్రవ్యోల్బణం తగ్గే అవకాశం ఉంది. సెప్టెంబరులో రిటైల్ ద్రవ్యోల్బణం భారీగా పెరగొచ్చని అంచనా. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో రిటైల్ ద్రవ్యోల్బణం 4.5శాతంగా ఉండే అవకాశం ఉంది. తయారీ ఖర్చులు తగ్గడం, ప్రభుత్వ విధానాలు, దేశీయంగా పెరుగుతున్న డిమాండ్ తదితర కారణాలతో తయారీ రంగం వృద్ధి చెందుతోంది. ఆర్థిక రంగం స్థిరంగా ఉంది. బ్యాంకుల కార్యకలాపాలు బలంగా ఉన్నాయి. యూపీఐ లైట్ వాలెట్ పరిమితి రూ.2000 నుంచి రూ.5వేలకు పెంపు

దేశంలోని సామాన్య ప్రజలకు ఈసారి కూడా ఉపశమనం లేదు. ఇఓఎల పెనుభారం తగ్గలేదు. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా , తన పాలసీ రేట్లలో ఎలాంటి మార్పులు చేయలేదు. యథాతథంగా, 6.50 శాతం వద్ద కొనసాగించింది. గత ఏడాది ఫిబ్రవరి నుంచి రిజర్వ్ బ్యాంక్ తన రెపో రేటును అలాగే కొనసాగిస్తూ వస్తోంది. రెపో రేట్‌లో ఎలాంటి మార్పు చేయకుండా, యథతథంగా కొనసాగించడం వరుసగా ఇది పదో సారి. 2024లో ఇది వరుసగా ఐదోసారి. ఆర్‌బీఐ మానిటరీ పాలసీ కమిటీ సమావేశంలో తీసుకున్న నిర్ణయాలను ఆర్‌బీఐ గవర్నర్ శక్తికాంత దాస్ వెల్లడించారు. . దేశంలో రెపో రేటును తగ్గించకూడదంటూ ఐదుగురు సభ్యులు ఓటు వేసినట్లు ఆర్బీఐ గవర్నర్ వెల్లడించారు.

# గ్రూప్-1 మెయిన్స్ షెడ్యూల్ విడుదల

హైదరాబాద్,అక్టోబర్ 9 తెలంగాణలో 'గ్రూప్-1' మెయిన్స్ పరీక్షల షెడ్యూల్‌ను తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ప్రకటించింది. అక్టోబరు 21 నుంచి 27వరకు గ్రూప్-1 మెయిన్స్ పరీక్షలు నిర్వహించ నున్నారు. ఆయాతేదీల్లో మధ్యాహ్నం 2 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు పరీక్షలు జరుగనున్నాయి. అయితే మధ్యాహ్నం 12:30 నుంచే అభ్యర్థులను పరీక్ష కేంద్రంలోకి అనుమతించనున్నారు. మధ్యాహ్నం1.30 తర్వాత అభ్యర్థులను పరీక్షా కేంద్రంలోకి ఎట్టిపరిస్థితుల్లోనూ అనుమతించరు. గ్రూప్-1 మెయిన్స్ పరీక్షలకు సంబంధించిన హాల్‌టికెట్లను అక్టోబరు 14 నుంచి వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంచనున్నారు. అభ్యర్థులు హాల్‌టికెట్‌లో పొందుపరిచిన అన్ని నిబంధనలు తప్పనిసరిగా పాటించాల్సి ఉంటుంది. రాష్ట్రంలో 563 గ్రూప్-1 పోస్టుల భర్తీకి 4.03 లక్షల మంది అభ్యర్థులు దరఖాస్తులు చేసుకున్నారు. జూన్ 9న గ్రూప్ 1 ప్రిలిమ్స్ పరీక్షను నిర్వహించిన సంగతి తెలిసిందే. ఈ ఎగ్జామ్ కు మొత్తం 3.02 లక్షల మందికిపైగా అభ్యర్థులు హాజరయ్యారు. ఈ పరీక్ష ఫలితాలను జులై 7న విడుదల చేశారు. ఇందులో 31,382 మంది అభ్యర్థులు గ్రూప్-1 మెయిన్స్‌కు అర్హత సాధించారు. వీరికి అక్టోబరు 21 నుంచి మెయిన్స్ పరీక్షలు నిర్వహించనున్నారు. గ్రూప్-1 మెయిన్స్‌లో మొత్తం 6 పేపర్లు ఉంటాయి. ప్రతీ పేపర్‌ను 150 మార్కులకు నిర్వహిస్తారు. పరీక్ష సమయం 3 గంటలు. మెయిన్ పరీక్షలను ప్రతీ రోజు మధ్యాహ్నం 2.30 గంటల నుంచి సాయంత్రం 5.30 వరకు నిర్వహిస్తారు.

# వరదసాయంపై చర్చకు రండి

(మొదటి పేజీ (తరువాయి)

రూ. 139 కోట్లు. అంతకు మించి అవినీతి జరిగిందని ఎలా చెబుతారు.. అంటూ ప్రశ్నించారు. వరద సాయం అందించడమే కాకుండా.. బుడమేరు గండ్లను పూడ్చేలా మంత్రులకు బాధ్యతలు అప్పజెప్పారన్నారు. వరద సమయంలో దాదాపు పదిరోజుల పాటు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కలెక్టరేట్‌లో మకాం వేసి రాష్ట్రంలో ఉన్న వరద ప్రాంతాల్లో పరిస్థితి సమీక్షించారని.. అంతేకాకుండా వార్డులకు సీనియర్ ఐఏఎస్ అధికారులను నియమించారని తెలిపారు. ప్రతి చిన్న అంశాన్ని పట్టించుకున్న చంద్రబాబు లాంటి నాయకుడు ఎవరైనా ఉంటారా అని అడిగారు. ఖజానా ఖాళీ చేసేసి.. అవినీతి ఖజానా అంటారా అంటూ మండిపడ్డారు. ఖజానాలో సొమ్మని తన జమానాలోనే జగన్ జమ చేసేసుకున్నారు అంటూ విరుచుకుపడ్డారు.

ఎగ్ పఫ్‌లకు జగన్ హయాంలో ఖర్చు పెట్టినట్టు కాదని.. కూటమి ప్రభుత్వంలో ప్రజల కోసమే ఖర్చు పెడతామని స్పష్టం చేశారు. గ్యాస్ స్టవ్వులు కూడా బాగు చేయించిన సీఎం ఎవరైనా ఉంటారా అని ప్రశ్నించారు. సీఎంగా ఉన్నప్పుడు జగన్ హెలీకాప్టరులో వెళ్లేవారని.. కానీ చంద్రబాబు జేసీబీల్లో పర్యటించారన్నారు. నీట మునిగిన ప్రతి ఇంటిని కడిగించారని తెలిపారు. జగన్‌ది అంతా ఫేక్ బతుకు.. ఎందుకీ బతుకు అంటూ మండిపడ్డారు. 11 సీట్లు వచ్చేసరికి జగనుకు చిప్ పోయినట్టుంది అంటూ విమర్శించారు. పుంగనూరులో ఓ అమ్మాయిని చంపేస్తే.. నలుగురు రేప్ చేసి చంపేశారని వైసీపీ ప్రచారం చేస్తోందని అన్నారు. తాను చేసే అవినీతే అందరూ చేసేస్తారనే భ్రమలో జగన్ ఉన్నారన్నారు. 'మేం పేరు కోసం కాదు.. ప్రజల కోసం పని చేశాం. ప్రజల కోసం పని చేస్తే.. పేరు ఆటోమేటిగ్గా వస్తుంది. అధికారిక చిహ్నాలను దుర్వినియోగం చేస్తున్నారు.. చర్యలు తీసుకుంటాం. రంగులకు.. సర్వే రాళ్లకు, ఎగ్ పఫ్‌ల కోసం వందల కోట్లు ఖర్చు పెట్టిన వాళ్లా మా గురించి మాట్లాడేది..? అంటూ హోంమంత్రి అనిత ఆగ్రహం వ్యక్తం చేశారు.

# మా తొలి ప్రాధాన్యం కాశ్మీర్‌కు రాష్ట్ర హోదానే

శ్రీనగర్,అక్టోబర్9 జమ్మూకశ్మీర్ అసెంబ్లీ ఎన్నికల ఫలితాల్లో నేషనల్ కాన్ఫరెన్స్ పార్టీ గెలుపు అనంతరం సీఎంగా ఒమర్ అబ్దుల్లా బాధ్యతలు చేపడతారని నేషనల్ కాన్ఫరెన్స్ అధినేత ఫరూక్ అబ్దుల్లా ప్రకటించిన విషయం తెలిసిందే. ఈనేపథ్యంలో పార్టీ ఉపాధ్యక్షుడు ఒమర్ అబ్దుల్లా మాట్లాడుతూ.. జమ్మూకశ్మీర్‌లో ప్రభుత్వం ఏర్పాటైన వెంటనే జమ్మూ-కశ్మీర్‌కు రాష్ట్ర హోదా ఇవ్వాలనే తీర్మానాన్ని ప్రధానికి సమర్పిస్తామన్నారు. నియోజకవర్గాల పునర్విభజన, ఎన్నికలు, రాష్ట్ర హోదా వరుసగా ఉంటాయన్నారు. కొందరు నేతలు జమ్మూకశ్మీర్‌ను దిల్లీతో పోల్చడంపై ఆయన మండిపడ్డారు. కశ్మీర్‌ను దిల్లీతో పోల్చవద్దని..ఎందుకంటే దేశ రాజధానికి రాష్ట్ర హోదా ఇస్తామని ఎవరూ చెప్పలేదన్నారు. కానీ కశ్మీర్‌కు రాష్ట్ర హోదాను పునరుద్ధరిస్తామని ప్రధాని, హోంమంత్రి, భాజపా సీనియర్ మంత్రులు చెప్పారని పేర్కొన్నారు. 2019 వరకు జమ్మూకశ్మీర్ రాష్ట్రంగానే ఉందన్న విషయాన్ని ఆయన గుర్తు చేశారు. కశ్మీర్‌లో శాంతిని నెలకొల్పడం, అభివృద్ధికి బాటలు వేయడం కోసం రాష్ట్ర హోదా తప్పనిసరి అని పేర్కొన్నారు. కశ్మీర్‌లో ఉన్న రాజకీయ పార్టీలను భాజపా లక్ష్యంగా చేసుకొని.. బలహీనపరచడానికి ప్రయత్నించిందని దుయ్యబట్టారు. కానీ ఆ పార్టీ ఎత్తులు ఫలించలేదన్నారు. ముఖ్యమంత్రిగా తన పేరును తన తండ్రి ప్రకటించడంపై ఒమర్ అబ్దుల్లా స్పందిస్తూ.. నేషనల్ కాన్ఫరెన్స్ శాసనసభా పక్ష సమావేశం అనంతరం మిత్రపక్షాలతో చర్చలు జరిపి ఈవిషయంపై నిర్ణయం తీసుకుంటామన్నారు. జమ్మూకశ్మీర్‌లో ఆర్టికల్ 370ని రద్దు చేయడంతో 2019లో ప్రత్యేక ప్రతిపత్తి హోదాను కోల్పోయింది. దీంతోపాటు ఆ రాష్ట్రం రెండు కేంద్ర పాలిత ప్రాంతాలుగా మారిపోయింది. జమ్మూకశ్మీర్‌కు తిరిగి రాష్ట్ర హోదా కల్పించాలన్నది ఫరూక్ అబ్దుల్లా నేతృత్వంలోని నేషనల్ కాన్ఫరెన్స్ డిమాండ్ చేస్తోంది.

# ప్రణాళిక బద్ధంగా వరి కొనుగోలు చేయాలి,

**జిల్లాలో 251 వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు,**

**క్షేత్రస్థాయి సిబ్బందికి శిక్షణ తరగతులను నిర్వహించండి,**

**నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్,**




తెలంగాణ కెరటం నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (అక్టోబర్ 9): నాగర్ కర్నూల్ జిల్లాలో రైతులకు ఏలాంటి ఇబ్బందులు కలగకుండా తగిన ప్రణాళికతో సజావుగా ధాన్యం కొనుగోళ్లు జరగాలని జిల్లా కలెక్టర్ అధికారులు ను ఆదేశించారు.బుధవారం నాగర్ కర్నూల్ జిల్లా సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో ఖరీఫ్ 2024 25 , వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల అవగాహన సదస్సు లో పంట ధాన్యం కొనుగోళ్ళకు సంబంధించి అదనపు కలెక్టర్ కే సీతారామారావు, ఆయా శాఖల అధికారుల, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల సీఈఓలతో, రైస్ మిల్లర్లతో, ఐకెపి, ల తో కలిసి జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్, సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ,జిల్లా నుండి ఈ సీజన్లో 2.18 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం వస్తుందని వ్యవసాయ అధికారులు అంచనా వేశారు. జిల్లాలో 251 వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు, ఏర్పాట్లు చేయనున్నట్లు తెలిపారు. ప్రభుత్వం గ్రేడ్-ఏ రకం వరి ధాన్యం క్వింటాల్ కు రూ 2320/-, సాధారణ వరి రకంనకు రూ. 2300/- లు, సన్న రకం ధాన్యాన్ని కి అదనంగా 500 రూ.లు బోనస్ చెల్లించి కొనుగోలు చేయనున్నట్లు తెలిపారు.

పంట విక్రయం విషయంలో రైతులు ఇబ్బందులకు గురికాకుండా, పూర్తి పారదర్శకంగా ధాన్యం సేకరణ జరగాలని ఎక్కడైనా అధికారులు, సిబ్బంది తప్పిదాల వల్ల రైతులు ఇబ్బందులు పడినా, బిల్లుల చెల్లింపులలో జాప్యం చేసినా సంబంధిత అధికారులనే బాధ్యులుగా పరిగణించి కఠిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ స్పష్టం చేశారు. ధాన్యం కొనుగోలు చేసిన వెంటనే సకాలం లో ట్యాబ్ ఎంట్రీ చేయించి 48 గంటల్లో రైతుల ఖాతాల్లో జమ చేసే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. ట్యాగ్ చేసిన మిల్లుకు మాత్రమే ధాన్యం పంపాలని అన్నారు. వ్యవసాయ అధికారుల వద్ద ఉన్న వరి కోతల వివరాల ఆధారంగా రైతులు ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చే విధంగా ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని సూచించారు.. ప్రతి కేంద్రంలో తప్పనిసరిగా వేయింగ్ మెషిన్, ఆన్లైన్ లో వివరాల నమోదు కోసం టాబ్ లు సమకూర్చుకోవాలని సూచించారు. రైతులకు ఇబ్బందులు కలుగకుండా తాగునీటి వసతి వంటి మౌళిక సౌకర్యాలనుకల్పించాలన్నారు. ధాన్య సేకరణకు సరిపడా హమాలీలను ఏర్పాటు చేసుకుని, ధాన్యం కొనుగోలు చేసిన వెంటనే నిర్దేశిత రైస్ మిల్లులకు పంపించాలన్నారు. సన్న రకం ధాన్యానికి ప్రభుత్వం క్వింటాలుకు రూ. 500 బోనస్ చెల్లించనున్నందున ధాన్యం సేకరించే సమయంలో ప్రైవేట్ మార్కెట్ కు చెందిన వ్యక్తుల నుండి ధాన్యం కొనుగోలు కేంద్రాలకు రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. అలాగే, సన్న రకం ధాన్యంలో దొడ్డు ధాన్యం కలువకుండా పకడ్బందీ నిఘా, పర్యవేక్షణ ఉంచాలన్నారు. కొనుగోలు కేంద్రాల నుండి రైస్ మిల్లులకు ధాన్యం నిల్వలు పంపించడానికి ముందు బస్తాలపై ధాన్యం రకం, కొనుగోలు కేంద్రం కోడ్ నెంబర్ తదితర వివరాలను తప్పనిసరి రాయాలని సూచించారు. జిల్లాలో సరిపడా టార్పాలిన్లు ప్రస్తుతం అందుబాటులో ఉన్నాయని, వారం రోజుల్లో మరిన్ని టార్పాలిన్లు జిల్లాకు రాన్నాయని కలెక్టర్ వివరించారు. వాతావరణ పరిస్థితుల గురించి రైతులకు ఎప్పటికప్పుడు సమాచారం తెలియజేయాలన్నారు. క్షేత్రస్థాయి సిబ్బందికి శిక్షణ తరగతులను నిర్వహించా లని అధికారులకు సూచించారు పంటకోత విషయంలో తేమశాతాన్ని దృష్టిలో ఉంచుకొని హార్వెస్టర్లకు అగ్రికల్చర్ ఆఫీసర్లు అవగాహన కల్పించాలన్నారు.

నాణ్యతా ప్రమాణాలకు లోబడి ధాన్యం తీసుకువచ్చే రైతులకు ప్రభుత్వం ప్రకటించిన మేరకు పూర్తి స్థాయిలో మద్దతు ధర అందేలా చూడాల్సిన గురుతర బాధ్యత అధికారులపై ఉందన్నారు. కొనుగోలు కేంద్రాలకు అవసరమైన తేమయంత్రాలు, ప్యాడి క్లీనర్లు , కాంటాలు, టార్పలిన్లు, గన్ని సంచులు వెంటనే కొనుగోలు కేంద్రాలకు పంపాలని అధికారులు సూచించారు.కొనుగోలు కేంద్రాల్లో కనీస సౌకర్యాలు త్రాగు నీరు,టెంట్,మద్దతు ధర సూచిస్తూ ఫ్లెక్సీ లు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. నిర్ణీత నాణ్యతా ప్రమాణాలు ప్రకారం ధాన్యం తీసుకు వచ్చేలా రైతులకు వ్యవసాయ అధికారులు అవగాహన కలిగించాలని కలెక్టర్ తెలిపారు. పోలీస్, రవాణా అధికారులు ఇతర రాష్ట్రాల నుంచి వరి ధాన్యం జిల్లాలకు రాకుండా పటిష్టమైన నిఘ ఉంచాలని ఆదేశించారు.

ప్రతి కొనుగోలు కేంద్రాల వద్ద రైతులకు అన్ని సదుపాయాలు కల్పించాలని సూచించారు. అన్ని శాఖల అధికారులు రైతుల కోసం పని చేయాలన్నారు.ఈ సమీక్ష సమావేశం నందు , జిల్లా పౌర సరఫరాల అధికారి శ్రీనివాస్, పిడీ డిఆర్డిఏ చిన్న ఓబులేసు, జిల్లా వ్యవసాయ అధికారి చంద్రశేఖర్, జిల్లా కో-ఆపరేటివ్ అధికారి రఘు, డియం సివిల్ సప్లై రాజేందర్, జిల్లా మార్కెటింగ్ అధికారి స్వరణ్ సింగ్, జిల్లా తూనికల కొలతల అధికారి అశోక్ రావు, వ్యవసాయ శాఖ %ూణా% లు,, మండల వ్యవసాయ అధికారులు, వ్యవసాయ విస్తరణ అధికారులు, డిపిఎం, మండల ఐకేపీ ఎపీఎం లు, జిల్లా వ్యవసాయ మార్కెటింగ్ కమిటీ సెక్రటరీలు, మరియు , సీఈఓ లు, జిల్లా రైస్ మిల్ అసోసియేషన్ అధ్యక్షులు, రైస్ మిల్లర్లు, హమాలీ కాంట్రాక్టర్లు, ధాన్యం రవాణా కాంట్రాక్టర్లు, జిల్లా సహకార శాఖ సిబ్బంది, మార్కెటింగ్ శాఖ సిబ్బంది, ఐకేపీ శాఖ సిబ్బంది, జిల్లా పౌర సరఫరాల శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఈవీఎం గోడౌన్ ను సందర్శించిన నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్



తెలంగాణ కెరటం నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (అక్టోబర్ 9): నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని వినాయకనగర్ లో గల ఈవీఎం గోడౌన్ ను బుధవారం జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్, సందర్శించారు. సాధారణ పరిశీలన ప్రక్రియలో భాగంగా క్షేత్రస్థాయి సందర్శన జరిపారు. గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల నాయకులులతో కలిసి ఈవీఎం గోడౌన్ కు వేసిన సీళ్లను పరిశీలించి, సీ.సీ టీ.వీలో బ్యాలెట్ యూనిట్లు, కంట్రోల్ యూనిట్లు, వివి.ప్యాట్లు, ఇతర ఎన్నికల సామాగ్రిని భద్రపరిచిన తీరును తనిఖీ చేశారు. ఈవీఎం గోడౌన్ వద్ద పోలీసు బందోబస్తు తీరును పరిశీలించారు. ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల భద్రత విషయంలో అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. కలెక్టర్ వెంట ఎన్నికల విభాగం సూపరింటెండెంట్ రవికుమార్, ఎలక్షన్ డిటి రఘు, తదితరులు ఉన్నారు.

## అభివృద్ధి కార్యక్రమాల నిధుల కోసం ముఖ్యమంత్రిని కలిసిన ఖేడ్ ఎమ్మెల్యే



తెలంగాణ కెరటం:నారాయణఖేడ్ నియోజకవర్గం ప్రతినిధి 09 అక్టోబర్సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ నియోజకవర్గం ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ మరియు నారాయణఖేడ్ నియోజకవర్గం పలు అభివృద్ధి కార్యక్రమాల కోసం తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి గౌరవ శ్రీ రేవంత్ రెడ్డి గారిని మరియు తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి గౌరవ శ్రీ భట్టి విక్రమార్క గారికి మెమోరాండంను అందించిన నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి అనంతరం ఎమ్మెల్యే గారు మొదటి విడత లోని నారాయణఖేడ్ నియోజకవర్గానికి ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ ని మంజూరు చేయాలని ముఖ్యమంత్రి గారిని కోరడం జరిగింది. దానికి ముఖ్యమంత్రి గారు కూడా సానుకూలంగా స్పందించి తప్పకుండా నియోజకవర్గానికి మొదటి విడతలోని మంజూరు అయ్యేవిధంగా చూస్తామని అన్నారు ఈ కార్యక్రమంలో వారితోపాటు తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేలు గారు మరియు దేవరకద్ర శాసనసభ్యులు జి. మధుసూదన్ రెడ్డి గారు తదితరులు పాల్గొన్నారు

## పేద రైతు కుటుంబాల్లో మెరిసిన మట్టిలో మాణిక్యాలు

తెలంగాణ కెరటం:కంగ్టి నా రా య ణా ఖే డ్ నియోజకవర్గం ప్రతినిధి 09అక్టోబర్ సంగారెడ్డి జిల్లా నారాయణాఖేడ్ నియోజకవర్గం కంగ్టి మండలంలో ఇటీవల ముగ్గురు విద్యార్థులు ఎంబీబీఎస్ కోర్స్ లో సీట్లు పొందారు. కంగ్టి గ్రామానికి చెందిన సిర్మా రాంరెడ్డి కూతురు సిర్మా అఖిల గవర్నమెంట్ మెడికల్ కాలేజ్ సీట్ సాధించగా.. తురకవడగామ కు చెందిన గులే రాజప్ప కుమారుడు గులే ప్రవీణ్ మహబూబాబాద్ ప్రభుత్వ మెడికల్ కాలేజీలో సీటు పొందారు. తడ్కల్ ఎడ్ల రేగడి తండా కు చెందిన బల్ సింగ్ కుమారుడు జీవన్ సింగ్ కు నల్గొండ ప్రభుత్వ మెడికల్ కాలేజీలో సీటు వచ్చింది.ముగ్గురు విద్యార్థులు పేద రైతు కుటుంబాలకు చెందినవారు కావడం విశేషం. మారుమూల ప్రాంతానికి చెందిన రైతు కుటుంబాల నుంచి వైద్యులుగా శిక్షణ పొందడానికి అర్హత సాధించడం తోపాటు ప్రభుత్వ కాలేజీల్లో సీట్లు పొందడంతో కుటుంబీకులతోపాటు పరిసర గ్రామాల్లోని ప్రజలు మరియు కంగ్టి ఎస్ ఐ విజయ్ కుమార్, ఎం పి ఓ సుభాష్ ప్రెస్ క్లబ్ కంగ్టి ఆధ్వర్యంలో సన్మానించడం జరిగింది

## డీఎస్సీ నియామకాల్లో ముఖ్యమంత్రి చేతుల మీదుగా నియామక పత్రాలు అందుకోవడానికి హైదరాబాద్ వెళ్ళిన నూతన ఉపాధ్యాయులు.

**మెదక్ జిల్లా విద్యాశాఖ అధికారి రాధా కృష్ణ తెలిపారు.**

తెలంగాణ కెరటం ఉమ్మడి మెదక్ జిల్లా ప్రధాన ప్రతినిధి అక్టోబర్ 9:డి ఎస్ సి - 2024 నియామకల్లో భాగంగా మెదక్ జిల్లా నుండి 272 అభ్యర్థులకు ముఖ్యమంత్రివర్యులు ఎనుముల రేవంత్ రెడ్డి చేతుల మీదగా నియామక పత్రాలు అందజేయనున్నట్లు జిల్లా విద్యాశాఖ అధికారి రాధా కృష్ణ తెలిపారు.బుధవారం మెదక్ స్థానిక బాలుర జూనియర్ కళాశాల ప్రాంగణంలో డీఎస్సీలో ఎంపికైన 272 అభ్యర్థులను టిఎస్ఆర్టిసి బస్సుల ద్వారా హైదరాబాద్ ఎల్బీ స్టేడియం కి తరలించే ప్రక్రియలో భాగంగా ఈ కార్యక్రమాన్ని జిల్లా విద్యాశాఖ అధికారి రాధాకృష్ణ జెండాతో ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రివర్యులు ఎనుముల రేవంత్ రెడ్డి బుధవారం అందరికీ ఎల్బీ స్టేడియంలో నియామక పత్రాలు అందజేయనున్నారు ఇందులో భాగంగామెదక్ జిల్లా నుంచి అన్ని విభాగాల్లో ఎంపికైన 272 మంది అభ్యర్థులు 6 బస్సులలో మెదక్ ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల నుండి బయలుదేరి వెళ్లడం జరిగిందన్నారు.. ప్రతి బస్సులో ఇద్దరు ఎం ఈ ఓ ను లైజన్ ఆఫీసర్స్ గా నియమించామని. వీరితో పాటు మెడికల్ డిపార్ట్మెంట్ నుంచి ఒక హెల్త్ అసిస్టెంట్, మరియు పోలీస్ కానిస్టేబుల్ ఉన్నారన్నారు. వీరందరికి జిల్లా కలెక్టర్ నర్సాపూర్ లో భోజన వసతి ఏర్పాటు చేసారని అని మెదక్ జిల్లా విద్యాధికారి రాధా కిషన్ తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు

## బాలల రక్షణ ,సంరక్షణ పై అవగాహన కార్యక్రమం

**సిద్దిపేట రూరల్ రాఘవాపూర్ గ్రామపంచాయితీ కార్యాలయంలో బాలల రక్షణ ,సంరక్షణ పై అవగాహన కార్యక్రమం**

**చైల్డ్ హెల్ప్ లైన్ ప్రతినిధి బాయికాడి లక్ష్మణ్**

తెలంగాణ కెరటం సిద్దిపేట జిల్లా క్రైమ్ ప్రతినిది

ఈ సందర్భంగా మహిళా శిశు సంక్షమా శాఖ ,బాలల పరిరక్షణ విభాగం చైల్డ్ హెల్ప్ లైన్ 1098 ప్రతినిధి బాయికాడి లక్ష్మణ్ మాట్లాడుతూ విద్యార్థులకు చైల్డ్ రైట్స్ పోక్సో ఆక్ట్ ,సెల్ఫ్ అవేర్నెస్ బాల కార్మికుల గురించి మరియు చైల్డ్ మ్యారేజ్ గురించి పిల్లలకి అవగాహన కల్పించడం జరిగింది. జీరో 0 నుండి 18 సంవత్సరాలు గల బాల బాలికల యొక్క రక్షణ ,సంరక్షణ కోసం చైల్డ్ హెల్ప్ లైన్ పనిచేస్తుందని అన్నారు .స్కూల్ డ్రాప్ అవుట్ స్టూడెంట్స్ , బాలల అబ్యూజ్ ,బాల కార్మికుల వ్యవస్థ పై అహగహాన కల్పించడం జరిగింది. బాలలకు ఏ సమస్య వచ్చినా చైల్డ్ హెల్ప్ లైన్ నెంబర్ 1098 కి కాల్ చేయాలని తెలిపారు .చైల్డ్ హెల్ప్ లైన్ 24 గంటలు అందుబాటులో ఉంటుందని అన్నారు.ఈ కార్యక్రమలో బాలల పరిరక్షణ విభాగం నుండి కనకరాజు,గ్రామ కార్యదర్శి యాదగిరి యూత్ సభ్యులు పాల్గొనడం జరిగింది.

# బహుజనుల రాజకీయ సిద్ధాంతకర్త మాన్యశ్రీ కాన్షీరామ్ 18వ వర్ధంతి

## ఘన నివాళులు అర్పించిన ధర్మ సమాజ్ పార్టీ నాయకులు,



తెలంగాణ కెరటం నారాయణపేట ప్రతినిధి,డాక్టర్ బిఆర్ అంబేడ్కర్ నిజమైన వారసుడు, బహుజన రాజకీయ సిద్ధాంతకర్త మాన్యశ్రీ కాన్షీరాం నేడు 18వ వర్ధంతి సందర్భంగా ధర్మ సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది జిల్లా నాయకులు అడ్వకేట్ దశరథ్ కుమార్ మాట్లాడుతూ ఒక ఓటు-ఒక నోటు' అనే నినాదంతో ప్రజల దగ్గరకు వెళ్లి వారిచ్చే డబ్బుతోనే ప్రచారం చేశాడు.కులాన్ని నిర్మూలిద్దాం-బహుజన సమాజాన్ని" నిర్మిద్దాం అంటూ దేశవ్యాప్తంగా ఉద్యమం చేపట్టాడు. నువ్వు 85 శాతం ఉండగా 15 శాతం మీద ఎందుకు ఆధారపడతావు నడువు పార్లమెంటుకు,అసెంబ్లీకి నడువు. నీ కాళ్లమీద నీవే నడువు అంటూ బహుజనులను వివరించి భారతదేశంలో తొలి దళిత మహిళ ముఖ్యమంత్రిగా కుమారి మాయావతిని చేసిన ఘనత కాన్సిరాం గారిది రాజకీయ పునర్నిర్మాణం లేకుండా ఎటువంటి సాంస్కృతిక పునర్నిర్మాణం సాధ్యంకాదన్న డా బీఆర్ అంబేత్కర్ సూత్రీకరణను మనస్సాక్షిగా విశ్వసించి ఆ ఆశయ సాధనకోసం జీవితకాలం వెచ్చించినవాడు కాన్షిరామ్. రాజకీయాధికారమనే "మాస్టర్ కీ" సకల సమస్యలకు పరిష్కారమని భావించిన అంబేద్కర్ కలల సౌధం నిర్మించాలను కున్నాడు కాన్షిరామ్. లక్ష్య సాధనలో సైంటిస్ట్ , సోషల్ సైంటిస్ట్ గా మారిపోయా డుఅలాగే మక్తల్ అంబేద్కర్ సంఘం అధ్యక్షులు పృధ్వీరాజ్ మాట్లాడు తూ రక్తపు బొట్టు నేలరాలకు ండానే భారతదేశంలో బ్యాలెట్ పద్ధతిలో రాజ్యాధి కారం సాధించవచ్చని నిరూపించాడు.ఈ దేశానికీ కాబోయే పాలకులం, నోట్ల రాజ్యాన్ని చెరిపి ఓట్ల రాజ్యం స్థాపించడం మనకర్తవ్యం అనే స్పృహను కల్పించాడు. ఆత్మగౌరవం, సమానత్వం, కుల రహిత సమాజం కొరకు పోరాటం నడిపాడు. ఒక్కడిగా మొదలై, 25 మందితో మొదటి సమావేశంతో కదిలి లక్నోలో 25 లక్షల మంది ప్రజలతో బహుజన మహా సభలు నడిపించాడు. రెండు పాదాలు- రెండు చక్రాల (కాళ్లు, సైకిల్ )తో భారతదేశమంతటా పర్యటించి, సామాజిక చైతన్య ఉద్యమం నడిపించిన ఘనత మానేవారు కన్సీరామ్ గారిది అని అన్నారు ఈ కార్యక్రమానికి జిల్లా నాయకులు డేవిడ్ మహారాజ్ ఈశ్వర్ కర్ని బాలరాజ్ డా"రామకృష్ణ ఆర్ఎంపి మక్తల్ నర్వ మండల్ నాయకులు గువ్వల శివరాజ్ అరుణ్ అంజి వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు,

# వీధిలైట్లను ప్రారంభించిన మాజీ జెడ్పిటిసి డాక్టర్ అనురాధ



తెలంగాణ కెరటం అచ్చంపేట (అక్టోబర్ 9):అచ్చంపేట నియోజకవర్గం అమ్రాబాద్ మండలం ఎల్మపల్లి గ్రామంలోని వీధిలైట్లను ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ సతీమణి సి.బి.ఎం ట్రస్ట్ చైర్ పర్సన్ మాజీ జెడ్పిటిసి డాక్టర్ అనురాధ మంగళవారం రాత్రి గ్రామంలోని వీధి హైమాక్స్ లైట్లు ప్రారంభోత్సవ చేశారు. కార్యక్రమంలో వీధిలైట్లను ఏర్పాటు చేయడంతో గ్రామస్తులు తమ గ్రామం వెలుగులతో నిండిందని హర్షం వ్యక్తం చేస్తూ వీధిలైట్లును ఏర్పాటు చేసిన డాక్టర్ అనురాధకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజా ప్రతినిధులు,మహిళలు, ప్రజలు, పాల్గొన్నారు.

# షబ్బీర్ అలీ సూచన మేరకు 45,వ వార్డులో ని నూతన బోర్ వేయించిన మున్సిపల్ చైర్మన్ గడ్డం ఇందుప్రియ...



తెలంగాణ కెరటం కామారెడ్డి జిల్లా ప్రతినిధి అక్టోబర్ 9:కామారెడ్డి పట్టణంలోని 45వ వార్డులో నీటి సమస్య ఉంది అని కౌన్సిలర్ చైర్ పర్సన్ దృష్టికి తీసుకురావడం వల్ల వెంటనే స్పందించి బోర్ వేయించడం జరిగింది సమస్య తీర్చడానికి మున్సిపల్ చైర్మన్ కొబ్బరి కాయ కొట్టి బోర్ ప్రారంభించడం జరిగింది.అనంతరం చైర్ పర్సన్ మాట్లాడుతూ... చెట్లు నాటడం ప్రతి ఒక్కరి బాధ్యత అని, పర్యావరణాన్ని కాపాడిన వారిమౌతామన్నారు. సీజనల్ వ్యాధులు వ్యాపిస్తుందున ప్రతి ఒక్కరు ఇంటి చుట్టుపక్కల పరిశుభ్రతను పాటించాలని పరిసరాలు నీటిగా ఉంచుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలోని, వార్డ్ కౌన్సిలర్.పిట్ల వేణుగోపాల్, గరిగంటి లక్ష్మీనారాయణ, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

# ఎస్పి పనితీరు ప్రశంసనీయం

## - అధికారులు, సిబ్బంది మరింత సమర్థవంతంగా పనిచేయాలి.

### - సీపీ సుధీర్ బాబు ఐపీఎస్





మేడ్చల్ మల్కాజిగిరి, అక్టోబర్ 9 (తెలంగాణ కెరటం)రాచకొండ స్పెషల్ బ్రాంచ్ సిబ్బందికి విధి నిర్వహణ సులభత రమయ్యేలా టాబ్లెట్లు, డెస్క్ టాప్ కంప్యూటర్ల వంటి సాంకేతిక పరికరాలను కమీషనర్ అందజేశారు. రాచకొండ సిపి శ్రీ సుధీర్ బాబు ఐపీఎస్ రాచకొండ స్పెషల్ బ్రాంచ్ అధికారులు మరియు సిబ్బందితో నేరేడ్మెట్ లోని కమిషనర్ కార్యాలయంలో ప్రత్యేక సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో కమిషనర్ గారు మాట్లాడుతూ రాచకొండ స్పెషల్ బ్రాంచ్ విభాగం అద్భుతంగా పని చేస్తోందని, వివిధ విభాగాల క్షేత్రస్థాయి సిబ్బందికి మరియు వివిధ పోలీస్ విభాగాలకు అవసరమైన తోడ్పాటు అందిస్తూ నేరశాతం తగ్గింపునకు కృషి చేస్తోందని పేర్కొన్నారు. పాస్ పోర్ట్ వెరిఫికేషన్, జాబ్ వెరిఫికేషన్, పోలీస్ క్లియరెన్స్ సర్టిఫికెట్స్ వంటి అనుమతుల జారీలో సమర్థవంతంగా మరియు వేగవంతంగా పని చేస్తోందని పేర్కొన్నారు. స్పెషల్ బ్రాంచ్ సిబ్బంది మరింత సమర్థవంతంగా పనిచేసేందుకు వారికి విధి నిర్వహణ మరింత సులభతరం అయ్యేందుకు అవసరమైన సాంకేతిక తోడ్పాటు అందించే ఉద్దేశంతో ఈరోజు స్పెషల్ బ్రాంచ్ జోన్ల అధికారులు మరియు వివిధ విభాగాల సిబ్బందికి ట్యాబ్లెట్లు, లాప్ టాప్ లు, కంప్యూటర్లు, టీవీలు కలర్ జిరాక్స్ ప్రింటర్లు, స్కానర్లు, హార్డ్ డిస్కుల వంటి అత్యాధునిక సాంకేతిక పరికరాలను అందజేశారు. స్పెషల్ బ్రాంచ్ అధికారులు మరియు సిబ్బంది ఇక మీదట మరింత సమర్థవంతంగా పనిచేయాలని కమిషనర్ సూచించారు. ఈ కార్యక్రమంలో డిసిపి ఎస్బి కరుణాకర్, ఏసీపి శ్రీధర్ రెడ్డి, ఇన్స్పెక్టర్లు అశోక్, మన్మోహన్, స్వామి, వెంకటేశ్వర్లు, మహేందర్ రెడ్డి మరియు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# మెదక్ ఎమ్మెల్యే డాక్టర్ మైనంపల్లి రోహిత్ రావు దంపతులు ఏడుపాయల వనదుర్గ భవాని మాతకు ప్రత్యేక పూజలు



తెలంగాణ కెరటంఉమ్మడి మెదక్ జిల్లా ప్రధాన ప్రతినిధి అక్టోబర్ 9:మెదక్ జిల్లా పాపన్నపేట మండలంలోని ఏడుపాయల వనదుర్గ మాత దేవాలయంలో బుధవారం ఏడుపాయల దేవస్థానం కు విచ్చేసిన నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్.మైనంపల్లి రోహిత్ రావు దంపతులు ఏడుపాయల వనదుర్గభవాని మాత కు ప్రత్యేక పూజలు నిర్వహించారు.

# భూంపల్లి లో హిందూసేన యూత్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం





తెలంగాణ కెరటం కామారెడ్డి జిల్లా ప్రతినిధి అక్టోబర్ 9:కామారెడ్డి జిల్లా సదాశివ నగర్ మండలం భూంపల్లి గ్రామంలో హిందూసేన దుర్గామాత మండపం వద్ద అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ముందుక దుర్గామాత వద్ద ప్రత్యేక పూజ కార్యక్రమం నిర్వహించి అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. గ్రామస్తులు తండోపతండాలుగా వచ్చి దుర్గామాతను దర్శించుకుని అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో హిందూ సేన యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# బతుకమ్మ పండుగ సందర్భంగా పెద్ద చెరువును పరిశీలించిన మున్సిపల్ చైర్పర్సన్ గడ్డం ఇందుప్రియ చంద్రశేఖర్ రెడ్డి





తెలంగాణ కెరటం కామారెడ్డి జిల్లా ప్రతినిధి అక్టోబర్ 9:తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు మొహమ్మద్ షబ్బీర్ అలీ సూచన మేరకు కామారెడ్డి పట్టణంలోని బతుకమ్మ పండుగ సందర్భంగా పెద్ద చెరువును పరిశీలించిన మున్సిపల్ చైర్పర్సన్ గడ్డం ఇందుప్రియ చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ, స్థలాన్ని పరిశీలించి కొబ్బరికాయ కొట్టి దగ్గరుండి గుంతలు ఉన్న దగ్గరలో మొరం వేయించడం జరిగింది. బతుకమ్మ వేయడానికి వచ్చే మహిళలకు చూడడానికి వచ్చే ప్రజలకు ఇబ్బంది కాకుండా చూసుకోవాలని మున్సిపల్ అధికారులకు ఆదేశించడం జరిగింది.ఈ కార్యక్రమంలో, పట్టణ కౌన్సిలర్లు, పాత శివ కృష్ణమూర్తి, ఎస్సై పర్వేజ్, మున్సిపల్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సీ వర్గీకరణపై ముఖ్యమంత్రి ఇచ్చిన హామీ నిలబెట్టుకోవాలి

## ప్రజాసంఘాల జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ పేట భాస్కర్



తెలంగాణ కెరటం, జగిత్యాల ప్రతినిధి, అక్టోబర్ 09 : ఎస్సీ, ఎస్టీల వర్గీకరణపై సుప్రీం కోర్టు ఇచ్చిన సంచలనాత్మక తీర్పును గౌరవిస్తూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలంగాణలో వర్గీకరణ అమలు చేస్తామని అసెంబ్లీ సాక్షిగా ఇచ్చిన హామీ నిలబెట్టుకోవాలని తెలంగాణ ప్రజాసంఘాల జేఏసీ, అంబేద్కర్ సంఘాల రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ పేట భాస్కర్ ముఖ్యమంత్రిని కోరారు. బుధవారం కోరుట్ల పట్టణంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద డిస్సీ ఫలితాల్లో ఎస్సీ వర్గీకరణ అమలు చేయక పోవడాన్ని నిరసిస్తూ రాష్ట్ర వ్యాప్తంగా మాదిగలు చేస్తున్న నిరసనలో భాగంగా అంబేద్కర్ మాదిగ సంఘం అధ్యక్షుడు శనిగారపు రాజేష్ ఆద్వర్యంలో జరిగిన నిరసన కార్యక్రమంలో పేట భాస్కర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణను అన్ని ప్రభుత్వ రంగాలతో పాటు డిఎస్సీలో సైతం వర్గీకరణ చేస్తామన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట నిలుపుకోవాలని, డిఎస్సీ నియామకపు పత్రాలలో ఎస్సీలకు సంబంధించిన 15 శాతం నియామకాలను అపివేయాలని, వర్గీకరణ చేశాకే ఇవ్వాలని కోరారు. జనాభా ప్రాతిపదికన ఎస్సీ కులాల న్యాయ బద్ధమైన పోరాటంలో విఘాతం కలిగించే ప్రయత్నాలు మానుకోవాలని వర్గీకరణపై వేసిన అనేక రివ్యూ పిటిషన్లను సుప్రీం కోర్టు కొట్టివేసిందని ఇది మాల, మాదిగల పంచాయతీ ఏ మాత్రం కాదని ఎస్సీల లోని 59 కులాల సమాంతర ఫలాల పంపిణీ పోరాటం అని పేట భాస్కర్ అన్నారు. అంతకు ముందు అంబేద్కర్ భవన్లో బహుజన పితామహుడు మాన్య కాన్షీరాం వర్ధంతి సందర్భంగా ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ మాదిగ కుల సంఘం అధ్యక్షులు శనిగారపు రాజేష్, మండల అధ్యక్షులు జాగర్ల రాజయ్య, జిల్లా ఉపాధ్యక్షుడు ఎస్.రాజయ్య, సీనియర్ నాయకులు మారంపెల్లి నర్సయ్య, బొల్లే గంగాధర్, తాళ్లపెల్లి రాజగంగారాం, చిట్యాల మధు, వొటారికారి సాయన్న, రాజేందర్, బైరి రవిదాస్, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# మరణించిన యాదగిరి కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేసిన కంటారెడ్డి తిరుపతిరెడ్డి



తెలంగాణ కెరటం ఉమ్మడి మెదక్ జిల్లా ప్రధాన ప్రతినిధి అక్టోబర్ 9: యూసుఫ్ పేట గ్రామంలో రోడ్డ యాదగిరి రెండు రోజుల క్రితం మరణించడం జరిగింది.వారికి తక్షణ ఆర్థిక సహాయం కింద గౌరవ కంఠారెడ్డి తిరుపతిరెడ్డి ఐదువేల రూపాయలు పంపించడం జరుగుతుంది. ఇట్టి కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ ఏర్పుల దాసయ్య గ్రామ ఉపసర్పంచ్ జ్యోతి గోపాల్ , ఎంపీటీసీ నిరుడు జ్యోతి సాయిల్, టిఆర్ఎస్వి మండల యూత్ అధ్యక్షుడు కుమ్మరి సాయిల్, గ్రామ టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు ఉప్పర్ శేఖర్, ఏఎంసీ డైరెక్టర్ బోల దుర్గాప్రసాద్, యువజన అధ్యక్షుడు బోల ఆంజనేయులు, గ్రామం మాజీ వార్డు మెంబర్ బైండ్ల అశోక్,ఆత్మ కమిటీ డైరెక్టర్ ఆలుగడ్డ లక్ష్మయ్య, తోట లక్ష్మణ్ బెస్త సాయిలు, చాకలి సాయిలు, రోడ్డ వెంకటేశం, రెండో సంగమేశ్వర్, ఇతర నాయకులు ఉన్నారు.

# బండారి క్రాంతి జన్మదినం సందర్భంగ చండికామాత ఆలయంలో ప్రత్యేక పూజలు.



తెలంగాణ కెరటంఉమ్మడి మెదక్ జిల్లా ప్రధాన ప్రతినిధి అక్టోబర్ 9: మెదక్ జిల్లా శివంపేట్ మండల్ పిల్లుట్ల గ్రామానికి చెందిన ప్రముఖ సంఘ సేవకులు బండారి గంగాధర్ కుమారుడు బండారి క్రాంతి జన్మదినం సందర్భంగా కుటుంబ సమేతంగా వెళ్లి చండి గ్రామంలో కొలువుదీరిన చండీకామాత ఆలయంలో వేద పండితుడు పంతులు ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు అర్చనలు అభిషేకాలు కుంకుమ అర్చనలు అమ్మవారికి నిర్వహించడం జరిగింది.అలాగే ఈరోజు దేవి శరన్న నవరాత్రి ఉత్సవాలలో భాగంగా బుధవారం సరస్వతి రూపంలో అమ్మవారు దర్శనమివ్వడం జరిగింది. అలాగే బుక్స్ పెన్ను పెన్సిల్లు పలకలు ఆ ఆలయం దగ్గర పంపిణీ చేయడం జరిగింది. ఆ అమ్మవారికి పూజలు నిర్వహించి మన గ్రామంలో గ్రామ ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని పాడిపంటలు బాగా పండాలని ఆ అమ్మవారి కోరడం జరిగింది.ఈ కార్యక్రమంలో చండీ గ్రామ ప్రజలు మరియు ఇతర గ్రామ ప్రజలు యువకులు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# అన్ని దానాలలోకెల్ల అన్నదానం మహాదానమని ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి



తెలంగాణ కెరటం ప్రతినీదీ నందిగామ అన్నారు సోమవారం నందిగామ మండలలో ని రంగాపూర్ గ్రామాల్లో దుర్గ మత మండపాల వద్ద జింకల శ్రీనివాస్ ఏర్పాటుచేసిన అన్నదాన కార్యక్రమంలో ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ పాల్గొని అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. దుర్గ మత మండపం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మండపాల నిర్వాహకులు వారిని ఘన స్వాగతం పలికి సత్కరించారు. అనంతరం ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి మాట్లాడుతూ యువత ఆధ్యాత్మిక కార్యక్రమంలో పాలుపంచుకోవడం సంతోషంగా ఉందన్నారు. ఆధ్యాత్మిక భావంతో మానసిక శక్తి సిద్ధించడంతోపాటు సేవా దృక్పథం అలవడుతుందని గ్రామాలలో స్నేహపూర్వక వాతావరణం నెలకొంటుందన్నారు. కార్యక్రమంలో పాల్గొన్నవారు తోట భాస్కర్. తోట అంజయ్య తోట చంద్రయ్య. తోట మహేందర్.ఆవుల ఆంజనేయులు.వనపల్లి నవీన్ కుమార్. తోట అవినాష్ కుమార్. జింకల బసవరాజ్.తోట నరేష్.ఆకుల గణేష్.జింకల రామచంద్ర.

# తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలను భావితరాలకు అందించాలని ఉద్దేశంతోనే ఘనంగా బతుకమ్మ ఉత్సవాలు కలెక్టర్

- ఇందులో భాగంగానే మెదక్ స్టేడియం నుండి రాందాస్ చౌరస్తా వరకు 2కే రన్ నిర్వహణ.

- ప్రతి మండలంలో గ్రామాల్లో పండుగవాతావరణంలోఘనంగా బతుకమ్మ సంబరాలు.

- యువజన క్రీడల నిర్వహణ శాఖలిఆధ్వర్యంలో క్రీడాకారులు యువత ఉత్సాహ భరితమైన వాతావరణంలో 2కె రన్.

- మెదక్ జిల్లా పోలీస్ యంత్రాంగం లిట్రాఫిక్ అంతరాయం కలగకుండా

- ప్రణాళిక బద్ధమైన చర్యలు.

- తెలంగాణ ఆడబిడ్డలందరికీ బతుకమ్మ దసరా శుభాకాంక్షలు.

- జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్.









తెలంగాణ కెరటం ఉమ్మడి మెదక్ జిల్లా ప్రధాన ప్రతినిధి అక్టోబర్ 9: బతుకమ్మ ఉత్సవాల్లో భాగంగా యువజన క్రీడల నిర్వహణ శాఖ ఆధ్వర్యంలో నిర్వహిం చిన 2కే రన్ విజయవంతం నిర్వహించడం జరిగిందని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు.బుధవారం యువజన క్రీడల నిర్వహణ శాఖ ఆధ్వర్యంలో మెదక్ స్టేడియం చౌరస్తా నుండి రాందాస్ చౌరస్తా వరకు టూ కె రన్ నిర్వహణ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ ముఖ్య అతిథి గా హాజరై టు కే రన్ కార్యక్రమాన్ని జెండాతో ప్రారంభించారు. ఈ కార్య క్రమంలో మెదక్ జిల్లాలో క్రీడాకా రులు యువత పాల్గొని ఉత్సాహభ రితమైన వాతావరణంలో ఈ కార్యక్రమం కొనసాగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ తెలంగాణ సాంస్కృతి సాంప్రదాయాలకు భావితరాలకు చాటి చెప్పే విధంగా జిల్లాలో ప్రతి మండలంలో ప్రతి గ్రామంలో బతుకమ్మ సంబరాలు ఘనంగానిర్వహించుకుంటున్నారని ఈ సంబరాల్లో భాగంగానే ప్రభుత్వ ఆదేశాల మేరకు 2కె రన్ కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున చేపట్టామని చెప్పారు.

జిల్లాలో అన్ని గ్రామపంచాయతీలు మున్సిపాలిటీలలో పిల్లలకు వ్యాచారచన , క్రీడా పోటీలు నిర్వహించి ప్రతిభ కనబరిచిన వారికి బహుమతులు అందిస్తున్నట్లు చెప్పారు.

తెలంగాణలో అతిపెద్ద పండుగ బతుకమ్మ పండుగ అని దసరా పండుగను తెలంగాణ ఆడబిడ్డలు పెద్ద ఎత్తున జరుపుకుంటారని ఆ సంస్కృతిని మనం ఇంకా కొనసాగించే విధంగా ప్రచారం కల్పించే విధంగా పగడ్బందీగా చర్యలుతీసుకుంటున్నామన్నారు మహిళలకు బాలికలకు ఎంతో ప్రాముఖ్యతనిస్తూ సంస్కృతి సాంప్రదాయాలకు ప్రపంచవ్యాప్తంగా చాటి చెప్పడానికి ప్రభుత్వ ఆదేశాల ప్రకారం కార్యక్రమాలను నిర్వహించడంజరుగు తుందన్నారు. తెలంగాణ ఆడబిడ్డలందరికీ బతుకమ్మ దసరా శుభాకాంక్షలు తెలిపారు. కలెక్టరేట్లో కూడా పెద్ద ఎత్తున బతుకమ్మ సంబరాలు జరుపుకుంటున్నామని. తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా యువజన క్రీడల నిర్వహణ అధికారి, దామోదర్ రెడ్డి, జిల్లా పౌర సంబంధాల అధికారి రామచంద్రరాజు, ఇతర క్రీడాకారులు, క్రీడాకారిణులు, పోలీస్ యంత్రాంగం తదితరులు పాల్గొన్నారు.





# ఉత్సాహంగా ముత్యాల ముగ్గుల పోటీలు..!

తెలంగాణ కెరటం నందిగామ (అక్టోబర్ 09) రంగాపూర్ గ్రామంలో విశ్వతేజ యూత్ ఆధ్వర్యంలో దుర్గాదేవి నవరాత్రులు సందర్భంగా ముగ్గుల పోటీలు నిర్వహించారు

ముఖ్య అతిథులుగా పాల్గొన్న ఆవుల ఆంజనేయులు మరియు తోట రేణు కుమార్ గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు నందిగామ మండల పరిధిలోని రంగాపూర్ గ్రామంలో ప్రతిరోజు అంగారంగా వైభవంగా దుర్గాదేవి పూజలు, మరియు భక్తి శ్రద్ధాలతో భజనలు, కోలాటాలు, బతుకమ్మలు గ్రామంలో చిన్న పెద్ద అందరు కలిసి నిర్వహిస్తున్నారు. ఈరోజు విశ్వతేజ యూత్ ఆధ్వర్యంలో దుర్గా దేవి నవరాత్రులు సందర్భంగా మహిళలు, యువతులు ముగ్గుల పోటీలో పాల్గొన్నారు. ముఖ్యఅతిథిగా ఆవుల ఆంజనేయులు మరియు తోట రేణు కుమార్ పాల్గొని, ముగ్గుల పోటీలో గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో గ్రామ ప్రజలందరూ కలిసిమెలిసి అమ్మవారి ఆశీస్సులు పొంది, గ్రామ ప్రజలందరూ చిన్న పెద్దలందరూ ఆయురారోగ్యాలతో ఉండాలని ఆయన దుర్గామాతను వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు వన్పల్లి నవీన్, తోట అశోక్,హరీష్, శ్రీధర్, రవితేజ, నందు, శ్రీకాంత్, నవీన్ కుమార్, జగన్, రమేష్, తదితరు



# 'గల్ఫ్ చేసిన మేలు' ఆల్బమ్ రిలీజ్ చేసిన వందేమాతరం శ్రీనివాస్

తెలంగాణ కెరటం, జగిత్యాల ప్రతినిధి, అక్టోబర్ 09 : తెలంగాణ యువకులను గల్ఫ్ దేశాలు ఎంతగానో ఆదుకున్నాయని, అక్కడి ప్రజలు మన కార్మికులకు ఇచ్చిన ఉపాధి గురించి చెపుతూ దుబాయ్ లో ఉండే సింగర్, రైటర్ మేడిపల్లి మండలం రాజలింగంపేట గ్రామానికి చెందిన మల్లేష్ కోరెపు (ప్రస్తుతం దుబాయ్) రాసిన 'గల్ఫ్ చేసిన మేలు" ఆల్బమ్ పాటను ప్రముఖ సినీ సంగీత దర్శకులు వందే మాతరం శ్రీనివాస్ సంగీతం జత చేసి పాడారు. పాట ఆడియో స్వయంగా దుబాయ్ వెళ్లి స్పార్క్ మీడియా ఆధ్వర్యంలో జరిగిన బతుకమ్మ సంబరాల వేదికగా సిడి పోస్టర్ ను రిలీజ్ చేశారు. నా పాట వందే మాతరం సార్ పాడటం చాలా అదృష్టం గా భావిస్తున్నానని, పాట ఖర్చులకు ఆర్థిక సహాయం చేసిన



దుబాయ్ ప్రముఖులు తోట రాం కుమార్, సత్యం రాధారపు, మోతె రాములు, మనోజ్ పటేల్, సుతారి సత్యం, కొట్టాల సత్యనారాయణ గౌడ్, స్పార్క్ మీడియా అరుణ్ లకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఇంత గొప్ప పాటను వీడియో కూడా చేయించాలని, అందుకు కూడా మీరే ముందుండి మల్లేష్ కు సహకరించాలని వందేమాతరం శ్రీనివాస్ వారిని ప్రత్యేకంగా





కోరారు. ఈ కార్యక్రమంలో యూట్యూబ్ ఫెమ్ డాన్సర్ నాగ దుర్గ, రేడియో ఖుషి 92.2 ఎఫ్ఎమ్ టీమ్, టీ హోమ్ రియల్ ఎస్టేట్ వైకుంఠ రావు, లావణ్య తదితరులు పాల్గొన్నారు.

## కల్యాణ లక్ష్మీ, షాదీ ముబారక్ చెక్కులను అందజేసిన ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి



తెలంగాణ కెరటం నారాయణపేట ప్రతినిధి, మక్తల్ నియోజకవర్గం నర్వ మండల కేంద్రంలో రైతు వేదిక వద్ద కల్యాణ లక్ష్మీ, షాదిముబారక్ చెక్కులను లబ్ధిదారులకు అందజేసిన మక్తల్ నియోజకవర్గ శాసనసభ్యులు శ్రీ వాకిటి శ్రీహరి అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ నియోజకవర్గ అభివృద్ధిలో భాగంగా నర్వ మండలానికి ఇప్పటి వరకు రైతు రుణ మాఫీ కింద 4824 మంది రైతులకు సుమారు 42 కోట్ల రూపాయల రుణ మాఫీ, మండల కేంద్రానికి జూనియర్ కళాశాల,గురుకుల పాఠశాల, విద్యార్థులకు క్రీడమైదానలకు 7 కోట్ల రూపాయలు,మండలంలోని పలు గ్రామాలకు సీసీ రోడ్లు, బీటి రోడ్ల లకు సుమారు 15 కోట్ల రూపాయల నిధులను తేసుకరావడం జరిగిందని ఈ సంధర్బంగా ఎమ్మెల్యే అన్నారు ఇట్టి కార్యక్రమంలో కాంగ్రెస్ నేతలు నాయకులు పోలిస్ చంద్రశేఖర్ రెడ్డి, జగన్మోహన్ రెడ్డి, చెన్నయ్య సాగర్, వివేక వర్ధన్ రెడ్డి,శ్రీనివాస్ రెడ్డి,కృష్ణారెడ్డి,రవి ,అయ్యపు రెడ్డి, సంజీవ్ రెడ్డి,మహేష్,తదితరులు పాల్గొన్నారు

## దుర్గా నవరాత్రుల సందర్భంగా బిసి కాలనీలో మహా అన్నదానం



తెలంగాణ కెరటం, జగిత్యాల ప్రతినిధి, అక్టోబర్ 09 : దుర్గాదేవి నవరాత్రుల సందర్భంగా కోరుట్ల పట్టణంలోని 20,వ వార్డు, బీసీ కాలనీ సంక్షేమ యువజన సంఘం అధ్వర్యంలో బుధవారం మహా అన్నదానం నిర్వహించారు. దుర్గాదేవి నవరాత్రి ఉత్సవాలలో భాగంగా ప్రజలందరూ ఆయురారోగ్యాలతో అష్ట ఐశ్వర్యాలతో బాగుండాలని మహా అన్నప్రసాద దాతగా దువ్వ సత్యనారాయణ - గంగలక్ష్మి దంపతులు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. పట్టణ ప్రజలు, కాలనీ వాసులు, భక్తులు వేల సంఖ్యలో పాల్గొని అమ్మ వారి ఆశీస్సులు పొంది అన్నప్రసాదం స్వీకరించారు. ఈ కార్యక్రమంలో సంఘ గౌరవ అధ్యక్షులు బింగి సంతోష్, అధ్యక్షులు కటుకం రవి, ఉపాధ్యక్షులు బింగి మహేష్, రుద్ర స్వామి, గొడ్డుబర్ల రాజేంద్రప్రసాద్, చిలుక ఆనందం, యువత అధ్యక్షులు వాసల సంతోష్, ఉపాధ్యక్షులు రాపెల్లి అన్వేష్, ప్రధాన కార్యదర్శి గడ్డం సాయికృష్ణ, సహాయ కార్యదర్శిలు బింగి ప్రవీణ్, మిట్టపల్లి శేఖర్, కటుకం సాయితేజ, కోశాధికారి గన్నేరువరం ప్రవీణ్, గంగాధరి రాజేష్, రుద్ర నరేష్, సాడీగె మహేష్, బాసమాధవ్, శ్రవణ్, ఉదయ్, సాయి సుందర్, నాగార్జున సాయిమనిశ్, వికాస్, శ్రీకాంత్, ఆకాష్, వివేక్ తదితరులు పాల్గొన్నారు.

## మెడికల్ కళాశాలను పరిశీలించిన ఇంజనీర్ల బృందం



తెలంగాణ కెరటం నారాయణపేట ప్రతినిధి,రాష్ట్ర ఆరోగ్యశాఖ కార్యదర్శి ఆదేశాల మేరకు బుధవారం టీజీ ఎంఐడిసి ఇంజనీర్ల బృందం నారాయణపేట మండలంలోని అప్పక్ పల్లి వద్ద ప్రారంభానికి సిద్ధంగా ఉన్న మెడికల్ కళాశాలను పరిశీలించింది. జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, మెడికల్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ రా%శీ%కిషన్ తో కలిసి టీజీ ఎంఐడిసి చీఫ్ ఇంజనీర్ దేవేందర్ కుమార్, ఎస్.ఈ. సురేందర్ రెడ్డి, ఈ ఈ జైపాల్ రెడ్డి, లు కళాశాల భవన సముదాయాన్ని చూశారు. కళాశాలలో వివిధ విభాగాల ఏర్పాటు, అవసరమైన పరికరాలు, కల్పించాల్సిన వసతులు గురించి చర్చించారు. అలాగే అదే ఆవరణ లో నర్సింగ్ కళాశాల నిర్మాణం విషయాన్ని చీఫ్ ఇంజనీర్ దేవేందర్ కుమార్ ప్రస్తావించారు. త్వరలోనే చిన్నపిల్లలు, తల్లులకు కళాశాల కింది అంతస్తులో సేవలు అందించే అంశం చర్చకు వచ్చింది. అందులో భాగంగానే కళాశాల భవనంలోని కింది అంతస్తులోని గదులను చీఫ్ ఇంజనీర్ పరిశీలించారు. అయితే కళాశాల ప్రిన్సిపల్ కళాశాల కు రోడ్డు, ప్రహరీ, మార్చురీ నిర్మాణం గురించి చీఫ్ ఇంజనీర్ దృష్టికి తీసుకువెళ్లారు. స్పందించిన ఆయన త్వరలోనే అన్నీ ఒక్కొక్కటిగా నిర్మాణాలు జరుగుతాయని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ మల్లికార్జున్, టీజీ ఎంఐడిసి డీ ఈ ఈ కృష్ణమూర్తి, ఏ.ఈ. సాయి మురారి తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయి ఫోటోగ్రఫీ షార్ట్ ఫిల్మ్ పోటీలకు ఆహ్వానం: జిల్లా ఎస్పీ శ్రీ యోగేష్ గౌతమ్ ఐపీఎస్




తెలంగాణ కెరటం నారాయణపేట ప్రతినిధి, పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం (ఫ్లాగ్ డే)ను పురస్కరించుకొని నారాయణపేట జిల్లా పరిధిలో గల ఔత్సహిక ఫోటోగ్రాఫర్లకు ఫోటోగ్రఫీ అదేవిధంగా షార్ట్ ఫిల్మ్ కు సంబంధించి తెలంగాణ రాష్ట్ర పోలీస్ శాఖ ఆధ్వర్యంలో రాష్ట్ర స్థాయిలో పోటీలను నిర్వహిస్తున్నట్లు జిల్లా ఎస్పీ శ్రీ యోగేష్ గౌతమ్ ఐపీఎస్ ఒక ప్రకటనలో తెలిపారు. పోలీస్ ఫ్లాగ్ డే పోలీస్ అమరవీరుల ప్రాణత్యాగాలను స్మరిస్తూ ఈనెల 21 న వారోత్సవాలు నిర్వహించబడుతాయని ఈ పోటీలకు విద్యార్థులతో పాటు, యువత ఔత్సాహిక ఫోటోగ్రాఫర్లు ఉత్సహంగ పాల్గొనాలని అన్నారు. ఇందులో భాగంగా పోలీసుల త్యాగాలు, పోలీసు విధుల్లో ప్రతిభను తెలిపే విధంగా ఉండే ఇటీవల కాలంలో తీసిన (3) ఫోటోలు తక్కువ నిడివి (3 నిమిషాలు) గల షార్ట్ ఫిలిమ్స్ తీసి రాష్ట్రస్థాయి పోటీల కోసం ఈనెల 20వ తేదీలోపు జిల్లా పోలీస్ కార్యాలయంలో సంబంధిత షార్ట్ ఫిల్మ్ లోడ్ చేసిన పెన్ డ్రైవ్, 10 %ఇ% 8 సైజ్ ఫోటోలను పోలీస్ పిఆర్వో కు అందజేయాలన్నారు.

ఈ పోటీలకు నామినేషన్లు పంపించే ఔత్సహికులు మూడనమ్మకాలు,ఇతర సామాజిక రుగ్మతలు అత్యవసర సమయాల్లో పోలీసులు స్పందన ప్రకృతి వైపరిత్యాల్లో పోలీసుల సేవ. ఇతర సందర్భాల్లో పోలీసుల కీర్తి ప్రతిష్టలను సైబర్ నేరాలు ఈవ్టీజింగ్,ర్యాగింగ్ మత్తు పదార్థాల సేవనం వాటి అనర్దాలు పెంపొందించే అంశాలకు సంబంధించి గత సంవత్సరం 2023 అక్టోబర్ నుండి ప్రస్తుత సంవత్సరం అక్టోబర్ నెల ఇప్పటివరకు) తీసిన మూడు ఫోటోలు, షార్ట్ ఫిల్మ్ మాత్రమే పంపించాల్సి వుంటుంది. ఈ నెల 20 వ తారీఖు లోపు నారాయణపేట జిల్లా పోలీసు ప్రదాన కార్యాలయంలోని పిఆర్వో సెక్షన్ నందు ఇవ్వాల్సి వుంటుందని మరిన్ని వివరాల కోసం 9703908101, 8712670380 నెంబర్ ద్వారా పీఆర్ఓ ను సంప్రదించాలన్నారు. సమాజంలో శాంతి భద్రత పరిరక్షణ కోసం శ్రమించి తమ అసువులు బాసిన పోలీస్ అమరవీరుల త్యాగాలను స్మరిస్తూ నిర్వహిస్తున్న పోటీలకు విధ్యార్థులతో పాటు, ఔత్సాహికులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాల్సిందిగా జిల్లా ఎస్పీ శ్రీ యోగేష్ గౌతమ్ ఐపీఎస్ పిలుపునిచ్చారు.

# సిద్దిపేట జిల్లా ప్రజలందరికీ బతుకమ్మ పండుగ శుభాకాంక్షలు

### మాజీ మంత్రి ఎమ్మెల్యే హారీష్ రావు



తెలంగాణ కెరటం బెజ్జంకి ప్రతినిధి అక్టోబర్ 09 :తెలంగాణ సంస్కృతి, సాంప్రదాయలకు ప్రతీక అయినా బతుకమ్మ పండుగను జిల్లా ప్రజలందరు సంతోషంగా జరుపుకోవాలని మాజీ మంత్రి ఎమ్మెల్యే హరిశ్ రావు అన్నారు. బతుకమ్మ పండుగ సందర్భంగా జిల్లా ప్రజలకు హరీష్ రావు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, దేశంలోనే పూలను పూజించి, ప్రకృతిని ప్రేమించే గొప్ప పండుగ బతుకమ్మ అని అలాంటి సంస్కృతి మన తెలంగాణలో ఉందన్నారు. మహిళలను గౌరవిస్తూ, వారి ఔన్నత్యాన్ని చాటి చెప్పే గొప్ప పండుగ బతుకమ్మ అని, తొమ్మిది రోజుల పాటు తిరొక్క పూలతో, ప్రతిరోజు వేడుకగా ఆడపడుచులు జరుపుకున్న గొప్ప పండగ అని చివరి రోజు సద్దుల బతుకమ్మ పెద్ద బతుకమ్మ గా జరుపుకుంటామని, గ్రామాల్లో చెరువుల వద్ద, వాగులవద్ద ఇంటిల్లిపాది సద్దులు కట్టుకొని చేసుకొనే తెలంగాణ సాంప్రదాయాన్ని పరిడవిల్లె పండగ బతుకమ్మ అని అన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడి, బిఆర్ఎస్ ప్రభుత్వం వచ్చాక బతుకమ్మ పండుగను అధికారికంగా నిర్వహిస్తూ రాష్ట్ర పండుగగా గుర్తించిందన్నారు. ప్రతి ఏటా తెలంగాణ ప్రభుత్వ బతుకమ్మ కానుకగా ఆడపడుచులకు చీరల పంపిణీ చేశామని గుర్తు చేశారు. ఈ పండుగను ప్రజలందరు వేడుకగా, ఆనందోత్సాహాలతో జరుపుకోవాలని కోరారు.

## మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టరేట్ ప్రాంగణంలో బతుకమ్మ సంబరాలు..

### - ఎస్సీ సంక్షేమ, షెడ్యూలు తెగలు, విద్యా, పౌర సరఫరాల శాఖల ఆధ్వర్యంలో..





మేడ్చల్ మల్కాజిగిరి, అక్టోబర్ 9 (తెలంగాణ కెరటం)పూలనే దేవతగా భావించి పూజించే పండుగ బతుకమ్మ పండుగ, అలాంటి బతుకమ్మ పండుగను గత ఏడురోజులుగా ఎంతో ఉత్సహాంగా జరుపుకుంటున్నామని మేడ్చెల్ మల్కాజిగిరి జిల్లా జిల్లారెవెన్యూ అధికారి హరిప్రియ అన్నారు. మేడ్చెల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టరేట్ ప్రాంగణంలో ఎస్సీ సంక్షేమ, షెడ్యూలు తెగలు, విద్యా, పౌర సరఫరాల శాఖల ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా బతుకమ్మలను తయారు చేసి కలెక్టరేట్లోని మహిళ అధికారులు, సిబ్బందితో కలిసి జెసి, డిఆర్ఓ ఆనందోత్సహాలతో బతుకమ్మ ఆటలు ఆడారు. మహిళలందరు బతుకమ్మ పాటలు పాడుతూ ఎంతో సంతోషంగా బతుకమ్మ ఆడారు.

## కౌండిన్య సేన దుర్గామాత ను దర్శించి ? అన్నప్రసాదమ్ లో పాల్గొన్న జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కైలాస్ శ్రీనివాస్ రావు

తెలంగాణ కెరటం కామారెడ్డి జిల్లా ప్రతినిధి అక్టోబర్ 9:కామారెడ్డి జిల్లా కేంద్రంలో హౌసింగ్ బోర్డు కాలనీ లో కౌండిన్య సేన దుర్గామాతను దర్శించి అన్నప్రసాదమ్ లో పాల్గొన్న జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కైలాస్ శ్రీనివాస్ రావ్, న్యాయవాది దేవరజ్ గౌడ్, గోనె శ్రీనివాస్, పంపరి లక్ష్మణ్, దోమకొండ శ్రీనివాస్, తెజపు ప్రసాద్ , జమీల్ కాలనీ వాసులు చీటీ పాండురంగారావు. మరియూ భక్తులు పాల్గొన్నారు....

## పక్షవాతంతో బాధపడుతున్న మహిళకు వైద్య ఖర్చుల కొరకు ఆర్థిక సహాయం



తెలంగాణ కెరటం భీంగల్ ప్రతినిధి అక్టోబర్ 09: ఈరోజు భీంగల్ మండ లం ముచ్కూర్ గ్రామానికి చెందిన ఏనుగందుల సా యవ్వ పక్షవాతంతొ బాధ పడుతూ తీవ్రమైన అనారో గ్యానికి గురై మంచానికి పరిమితమైంది ఈ విష యాన్ని కాంగ్రెస్ పార్టీ నాయకుల ద్వారా తెలుసుకున్న బాల్కొండ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ముత్యాల సునీల్ కుమార్ చలించిపోయి మానవత హృదయంతో 5000 రూపాయల ఆర్థిక సహాయాన్ని పంపడం జరిగింది. ఈరోజు మా ఆర్థిక సహాయాన్ని కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు వారి కుటుంబానికి అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ అధ్యక్షులు బురెడ్డి సంతోషం ,గట్టు మురారి,కొరడి లింబాద్రి, సొసైటీ వైస్ చైర్మన్ గంగారెడ్డి, పల్లె లింబాన్న, మంద భూమేష్,జోరిగే ప్రశాంత్, గంగయ్య, కాలనీ మహిళలు పాల్గొన్నారు..

## ఇందూర్ విద్యాసంస్థల చైర్మన్ రేపాక ప్రదీప్ రెడ్డి జన్మదిన వేడుకలు



తెలంగాణ కెరటం వలిగొండ ప్రతినిధి అక్టోబర్ 9 యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ బడుగు బలహీన వర్గాల ఆశా జ్యోతి పీడిత ప్రజల కోసం నిరంతరం ప్రజ ల్లో ఉండే గొప్ప హృద య ప్రదాత స్పోర్ట్స్ స్టూడెంట్స్ ఫెరిడేషన్ చైర్మన్ రేపాక ప్రదీప్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా బుధవారం ఆయనను కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రెడ్లరేపాక మాజీ సర్పంచ్ మాద లావణ్య శంకర్ గౌడ్, జిల్లా గౌౌరె కాపర్ల సంగం డైరెక్టర్ దేశ బోయిన సూర్యనారాయణ యాదవ్, భగత్ సూర్యం, సతీష్, ఎస్ఎస్ఎఫ్ ఫౌండర్ చాగంటి రాజేష్, నాగరాజుగౌడ్, స్పోర్ట్స్ స్టూడెంట్ ఫెరిడేషన్ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ జగన్ జువ్వగాని సతీష్ గౌడ్, జువ్వగాని శ్రీహరి గౌడ్, కోమల్ల కుమార్, ధోని, శ్రీకాంత్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# పెద్దచెరువు కట్ట సుందరీకరణ

**-మున్సిపల్ ఛైర్ పర్సన్ గన్నె వనిత భూమి రెడ్డి**

**-మున్సిపల్ వైస్ ఛైర్ పర్సన్ అధికం సుగుణ బాలకిషన్ గౌడ్**



దుబ్బాక:అక్టోబర్09,(తెలంగాణ కెరటం)
సద్దుల బతుకమ్మ సందర్భంగా దుబ్బాక మున్సిపల్ పెద్ద చెరువు కట్టపై చెరువులో నిమజ్జనం చేసే చివరి సద్దుల బతుకమ్మ సందర్భంగా దుబ్బాక పెద్దచెరువు కట్టపై సుందరీకరణ లైటింగ్ డెకరేషన్ ఏర్పాట్లు చేశారు. ఇట్టి పనులను బుధవారం రోజున దుబ్బాక మున్సిపల్ ఛైర్ పర్సన్ గన్నె వనిత భూమి రెడ్డి,మున్సిపల్ వైస్ ఛైర్ పర్సన్ అధికం సుగుణ బాలకిషన్ గౌడ్,మున్సిపల్ కమిషనర్ కళ్యాణ్ రమేష్ కుమార్ పర్యవేక్షణ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

# మద్దునూర్, యస్వంతరావుపేట్ లో కాంగ్రెస్ మండల అధ్యక్షులు వేముల సుభాష్ పరామర్శ







తెలంగాణ కెరటం అక్టోబర్ 09
దర్మపురి నియ్జోజక వర్గ ప్రథినిది జగిత్యాల జిల్లా బుగ్గారం మండలం,మద్దునూర్ లో ఇటీవల ఈత చెట్టు పై నుండి పడి గాయపడిన ముంజాల మనోహర్ గౌడ్ మరియు యస్వంతరావుపేట్ గ్రామానికి చెందిన షేక్ ఇమాంబీ,తొర్తి రాజేశ్వరి ,తొర్తి లచ్చయ్య వివిధ కారణాలతో శస్త్ర చికిత్స చేయుంచుకొని రాగ మరియు జ్వరంతో బాధపడు తున్న చాంద్ లను కలిసి వారి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకొని పరామర్శించిన కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వేముల సుభాష్.ఆయన వెంట మద్దునూర్ మాజీ సర్పంచ్ బత్తుల తిరుపతి,గజ్జెల తిరుపతి,గాజుల రవి,తరల్లా మల్లేష్,నక్క కొమురయ్య,రెంటం శ్రీధర్,షేక్ సమీద్,బండారి మహేష్ తదితరులు వున్నారు.

# పోలీస్ రాజ్యంగా కాంగ్రెస్ పాలన నియోజకవర్గంకు వెళుతుంటే అడ్డుకుంటారా

## పోలీసుల హౌస్ అరెస్ట్ పై ఆగ్రహం వ్యక్తం చేసిన దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి






దుబ్బాక:అక్టోబర్09,(తెలంగాణ కెరటం)
పొద్దున లేచి తమ దుబ్బాక నియోజకవర్గం కు వెళుతుంటే సమయానికి పోలీసులు వొచ్చి హౌస్ అరెస్ట్ చేయడం ఏంటని దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు.బుధవారం ఉదయం కొండాపూర్ లోని నివాసం నుండి దుబ్బాక నియోజకవర్గం కు బయలు దేరుతున్న దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి ని లోకల్ పోలీసులు అడ్డుకున్నారు. హౌస్ అరెస్ట్ చేస్తున్నామని తెలుపడంతో ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు.తమ నియోజకవర్గం కు వెళుతుంటే హౌస్ అరెస్ట్ చేయడం ఏంటని ఆయన ప్రశ్నించారు.?ఎవరు చెప్పినా ఆగేది లేదని ముందుకెళ్లారు. ఈ క్రమంలో పోలీసులు అడ్డుకోవడం తో ఈ విషయమై డిసిపీ జయరాం తో ఎమ్మెల్యే మాట్లాడారు.నియోజకవర్గం వెళుతుంటే అడ్డుకుంటున్నారని, కనీసం మాదాపూర్ లోని తమ కార్యాలయంకు నైనా వెళ్ళనీయాలని కోరారు. డీసీపీ ఆదేశాల మేరకు పోలీసులు మాదాపూర్ కార్యాలయం కు తీసుకెళ్లి అక్కడ ఆఫీస్ అరెస్ట్ చేశారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, తెలంగాణ లో కాంగ్రెస్ పాలనలో పోలీస్ పాలన సాగుతుందని విమర్శించారు.ఎమ్మెల్యే లను విధులు అడ్డుకునే విధంగా పోలీసులు వ్యవహరించడం సరికాదన్నారు. కెసిఆర్ హయాంలో ధర్నా చౌక్ ఎత్తివేస్తె విమర్శలు చేసిన కాంగ్రెస్ నాయకులు నేడు నిర్బంధాలపై సమాధానం చెప్పాలన్నారు.ఎన్ని అడ్డంకులు సృష్టించినా ప్రజల పక్షాన పోరాటం సాగిస్తామన్నారు.

# జిల్లా కలెక్టర్ రాహుల్ రాజు కుటుంబ సభ్యులతో, మహిళలతో బతుకమ్మ ఆడి సందడి సందడి చేశారు






**తెలంగాణ పండుగల్లో బతుకమ్మకు ప్రత్యేక స్థానం ఉంది.**

**మన పండుగ,మన సంస్కృతి ఆడపడుచుల ఔన్నత్యానికి సూచిక బతుకమ్మ.**

**పూలను దేవతగా పూజించి ప్రకృతిని ప్రేమించే ఏకైక పండుగ బతుకమ్మ.
నిలువెత్తు బతుకమ్మలను వివిధ.**

**రకాల రంగు రంగుల పూలతో పేర్చి అందంగా.**

**అలంకరణలిఈ పండుగకు ప్రపంచ వ్యాప్తంగా గుర్తింపు ఉన్నది.**

**జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ కుటుంబ సభ్యులతో మహిళలతో బతుకమ్మ ఆడి సందడి చేసిన కలెక్టర్.**

**ప్రథమ స్థానం సంపాదించుకున్న డిఆర్డిఓ బతుకమ్మ.**

**జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఘనంగా బతుకమ్మ ఉత్సవాలు.**

**జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్.**




తెలంగాణ కెరటం ఉమ్మడి మెదక్ జిల్లా ప్రధాన ప్రతినిధి అక్టోబర్ 9:తెలంగాణ సంస్కృతి, సాంప్రదాయాలకు ప్రతీక బతుకమ్మ పండుగ అని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అన్నారు. బుధవారం ఐడిఓసి కార్యాలయంలో నిర్వహించిన బతుకమ్మ వేడుకలలో జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, ఆర్డీవో రమాదేవి,డిడబ్ల్యు ఓ బ్రహ్మాజీ, మెప్మా పీడీ ఇందిరా,డిసిఓ కరుణ, అడిషనల్ డిఆర్డిఓ సరస్వతి. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ శ్రీరామ్,డి ఆర్ డి ఓ పి డి శ్రీనివాసరావు, జడ్పీ సీఈవో ఎల్లయ్య,టీఎన్జీవో జిల్లా అధ్యక్షులు నరేందర్, కార్యదర్శి రాజ్ కుమార్ సంబంధిత అధికారులు జిల్లాలోని తెలంగాణ మహిళా సంక్షేమ సంఘం సభ్యులు తో కలిసి పాల్గొన్నారు. జిల్లా కలెక్టర్ జ్యోతి ప్రజ్వలన చేసి బతుకమ్మ వేడుకలను ప్రారంభించారు. సుమారు గంట పాటు మహిళలు పెద్ద ఎత్తున బతుకమ్మ ఆడిపాడి సందడి సందడి చేశారు.ఈ సందర్భంగా పలు శాఖల మహిళా ఉద్యోగులు తయారు చేసిన బతుకమ్మలతో జిల్లా కలెక్టర్ కార్యాలయ ప్రాంగణం సందడి వాతావరణం నెలకొంది. ఉద్యాన మరియు పట్టు పరిశ్రమ శాఖ, పేదరిక నిర్మూలన సంస్థ మెప్మా ఇందిరా మహిళా శక్తి మెదక్ , జిల్లా గ్రామీణ అభివృద్ధి శాఖ వంటకాల ప్రదర్శన, జిల్లా పర్యాటక శాఖ పర్యాటక ప్రదేశాలు స్టాల్ కలెక్టర్ పరిశీలించారు. బతకమ్మ ఉత్సవాల ఉద్దేశించి జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ బతుకమ్మ పండుగ ఎంతో గనమైన పండుగని ఈ పండుగ మన తెలంగాణకు గర్వకారణంగా నిలుస్తుందని అన్నారు. తొమ్మిది రోజుల పాటు ఆడబిడ్డలు అందరూ కలిసి తీరొక్క పూలును బతుకమ్మలుగా పేర్చి ఆడుకునే గొప్ప పండుగ అని అన్నారు. బతుకమ్మ పండుగ మన సంస్కృతికి అద్దం పడుతున్నదని,బతుకమ్మ పండుగను అందరు సంతోషంగా జరుపుకోవాలని తెలిపారు.ప్రకృతిని ప్రేమించే గొప్ప పండుగ బతుకమ్మ అని, ఇలాంటి సంస్కృతి మన తెలంగాణలోని ఉందని తెలిపారు మన పండుగ, సంస్కృతి, సంప్రదాయానికి ప్రతీక ఆడపడుచుల ఔన్నత్యానికి సూచిక అని తెలిపారు.ఆడప డుచులు బతుకమ్మ పండుగ ను ఆనందంగా జరుపుకోవాలని ఆకాంక్షించారు.అనంతరం డి ఆర్ డి ఓ బతుకమ్మకు మొదటి బహుమతి, మెప్మా డిపార్ట్మెంటుకు ద్వితీయ బహుమతి, మహిళా శిశు సంక్షేమ శాఖ కు తృతీయ బహుమతి జిల్లా కలెక్టర్ అందించారు.

## మూఢనమ్మకాల కు వ్యతిరేకంగా ప్రజలను చైతన్య పరచాలి

జిల్లాఎస్పీ కి డిబిఎఫ్ జిల్లా కార్యదర్శి దయాసాగర్ వినతి-



తెలంగాణ కెరటంఉమ్మడి మెదక్ జిల్లా ప్రధాన ప్రతినిధి అక్టోబర్ 9: మంత్రాలు,చెతబడులు,మూఢనమ్మకాలకు వ్యతిరేకంగా ప్రజలను చైతన్య పరచాలని జిల్లా ఎస్పి కి దళిత బహుజన ఫ్రంట్( డిబిఎఫ్)జిల్లా కార్యదర్శి హన్మకొండ దయాసాగర్ విజ్ఞప్తి చేశారు.బుధవారంనాడు జిల్లా ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డి ని తన కార్యాలయం లో డిబిఎఫ్ జిల్లా కార్యదర్శి హన్మకొండ దయాసాగర్ కలిసి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా హన్మకొండ దయాసాగర్ మాట్లాడుతూ ఇటివల కాట్రియల్ గ్రామం లో మంత్రాలు,చెతబడి, మూఢనమ్మకాల పేరుతో దళిత మహిళ ద్యాగల ముత్తవ్వను సజివదహనం చెసిన వారిపై చెత్త పరంగా కఠినంగా శిక్షించాలని కోరారు. మూఢనమ్మకాల నిర్మూలన చట్ట సాధన కమిటీ అధ్వర్యంలో మంత్రాల, చెతబడులు,మూఢనమ్మకాల పై వైజ్ఞానిక సాంస్కృతిక కార్యక్రమాలతో ప్రచారం నిర్వహిస్తామని ఎస్పీ కి వివరించగా దసర తరువాత 50 గ్రామాలలో చైతన్య కార్యక్రమాలు నిర్వహిద్దామని హామి ఇచ్చారని హన్మకొండ దయాసాగర్ తెలిపారు.శాస్త్ర సాంకేతిక రంగాలు అభివృద్ధి చెందుతుంటె సమాజం మూఢత్వంలో మునిగిపొతు తోటి వారిని బలి తీసుకొవడంఅటవికం,అమానుషమన్నారు.

## బహుజనుల రాజ్యాధికారమే బీఎస్పీ పార్టీ లక్ష్యం



తెలంగాణ కెరటం వలిగొండ ప్రతినిధి అక్టోబర్ 9 బహుజన్ సమాజ్ పార్టీ యాదాద్రి భువనగిరి జిల్లా కమిటీ సమక్షంలో బిఎస్పి వ్యవస్థాపకులు మాన్య శ్రీ కాన్షిరం 18వ వర్ధంతి కార్యక్రమాన్ని బుధవారం బిఎస్పి పార్టీ జిల్లా అధ్యక్షులు బాసాని మహేందర్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బొడ్డు కిరణ్ రాష్ట్ర కార్యదర్శి, నాయిని ప్రణయ్ రాష్ట్ర కోశాధికారి విచ్చేసి ముందుగా బహుజన్ నాయక్ మాన్య శ్రీ కాన్షిరాం చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారతదేశంలో బహుజనుల బతుకులు మార్చడం కొరకు ఉన్నటువంటి ఏకైక పార్టీ బహుజన్ సమాజ్ పార్టీ మాత్రమే అని అన్నారు. దేశవ్యాప్తంగా మాన్య శ్రీ కాన్షీరామ్ కాశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకు సైకిల్ యాత్రలు చేసి బహుజనులలో చైతన్యం నింపి, మనువాద పార్టీలలో వణుకు పుట్టించి ఏనాడు అసెంబ్లీ, పార్లమెంట్ లో అడుగుపెట్టనటువంటి కులాలను ఐక్యం చేసి, అట్టి కులాలను ఎమ్మెల్యేలు ఎంపీలు చేసి దేశంలోనే అతిపెద్ద రాష్ట్రమైన ఉత్తరప్రదేశ్ లో కుమారి మాయావతిని మూడుసార్లు ముఖ్యమంత్రిని చేసిన ఘనత అని, అక్కడ ఉన్నటువంటి బహుజనులకు రాజ్యాధికారాన్ని అందించి, జాతీయ అతి పెద్ద మూడవ పార్టీగా నిలబెట్టడం జరిగిందన్నారు. అన్ని జిల్లాలో ఉన్నటువంటి నాయకులు కార్యకర్తలు కష్టపడి పార్టీని బలోపేతం చేసి రాబోయే ఎన్నికల్లో గెలుపు దిశగా కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు గడ్డం వీరస్వామి, జిల్లా కోశాధికారి సల్ల బిక్షపతి, జిల్లా కార్యదర్శి కోరబోయిన పాండు, బోనగిరి అసెంబ్లీ అధ్యక్షులు సుక్క శ్రీకాంత్, అసెంబ్లీ కోశాధికారి బండారు జహంగీర్, అసెంబ్లీ నాయకులు నర్సిరెడ్డి, భువనగిరి బివిఎఫ్ కన్వీనర్ సిలివేరు మహేందర్, బీఎస్పీ నాయకులు ప్రవీణ్, సురేష్, శివ, వసంత్, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా గ్రంథాలయ చైర్మన్ ను సన్మానించిన కల్వకుర్తి ఎమ్మెల్యే.



తెలంగాణ కెరటం నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (అక్టోబర్ 9): నాగర్ కర్నూల్ జిల్లా గ్రంథాలయ చైర్మన్ గా నియామకమైన అడ్వకేట్ రాజేందర్ ను బుధవారం నాగర్ కర్నూలు జిల్లా కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాశిరెడ్డి నారాయణరెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం సీనియర్ నేతలను కార్యకర్తలకు గుర్తింపు ఇస్తుందని ఆయన అన్నారు. తెలంగాణ మలిదశ ఉద్యమంలో రాష్ట్రంలోనే తనకంటూ ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకున్న అడ్వకేట్ రాజేందర్ కు ప్రభుత్వం గ్రంథాలయ చైర్మన్గా నియమించడం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు.

# స్వచ్ఛంద పునరావాసం లో భాగంగా బాచారం ఫారెస్ట్ ను పరిశీలించిన గ్రామస్తులు









తెలంగాణ కెరటం నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (అక్టోబర్ 9):నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట నియోజకవర్గం అమ్రాబాద్ మండలం నల్లమల్ల అడవులలోని టైగర్ రిజర్వ్ ఫాస్ట్ లో ఉన్నటువంటి ఐదు గ్రామాలను తరలించడానికి కేంద్ర ప్రభుత్వం ప్రణాళిక సిద్ధం చేసింది అందులో భాగంగానే జిల్లా ఫారెస్ట్ అధికారి రోహిత్ గోపిడి గ్రామ పునరావాస కమిటీ అధ్యక్షులు సాయిబాబు, మాజీ సర్పంచ్ శత్రు నాయక్ ఆధ్వర్యంలో అమ్రాబాద్ మండలంలోని వటవర్లపల్లి, సార్లపల్లి , కుడిచింతలబయలు కొల్లం పెంట, పరహాబాద్ , గ్రామాలను స్వచ్ఛందంగా తరలించడానికి ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. అందులో భాగంగానే బుధవారం వటవర్లపల్లి గ్రామానికి చెందిన 150 మంది రైతులను పెద్దకొత్తపల్లి మండలం బాచారం పరిదిలో గల అటవీ ప్రాంతాన్ని పరిశీలించిన రైతులు ఈ ప్రాంతం మాకు నచ్చింది లావుని పట్టాలు కాకుండా పట్టా ల్యాండ్ మార్చి ఇవ్వడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉంటే స్వచ్ఛందంగా ముందుకు వెళ్లడానికి మేము సిద్ధంగా ఉన్నామని రైతులు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ గురు ప్రసాద్. శిక్షణ ఆఫీసర్ ధర్మానాయక్ ,సెక్షన్ ఆఫీసర్ వెంకటేష్, తేజ, పరివిన బేగం ,పునరావాస కమిటీ సభ్యులు లక్ష్మణ్ రాజ్ , చారగొండ బాలకృష్ణ, కే. తులసి నాయక్, మక్బుద్. కరీం, జానకిరామ్, పత్యా నాయక్, జూలు నాయక్, తదితరులు పాల్గొన్నారు

# పొగాకు వల్ల కలిగే ఆరోగ్య సమస్యలను ప్రజలకు వివరించాలి

ధూమపాన రహిత జిల్లాగా మార్చాలి. పొగాకు అమ్మితే జరిమానా విధించాలి.

అదనపు కలెక్టర్లు కె సీతారామారావు, దేవ సహాయం.







తెలంగాణ కెరటం నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (అక్టోబర్ 9)పొగాకు ఉత్పత్తుల వినియోగం వల్ల కలిగే ఆరోగ్య సమస్యలపై ప్రజలకు అవగాహన కల్పించాలని, నాగర్ కర్నూల్ జిల్లా అదనపు కలెక్టర్లు కె సీతారామారావు, దేవ సహాయం లు , అధికారులకు సూచించారు. బుధవారం కలెక్టరేట్ లోని అదనపు కలెక్టర్ ఛాంబర్ లో జాతీయ పొగాకు నియంత్రణపై డిస్ట్రిక్ టాస్క్ ఫోర్స్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ కె. సీతారామారావు దేవ సహాయంలు మాట్లాడుతూ శరీరంపై పొగాకు యొక్క ప్రభావాలు తీవ్రంగా ఉంటాయని, జీవితాంతం ధూమపానం చేసే వ్యక్తికి ప్రాణాంతకమైన వ్యాధులు వచ్చే ప్రమాదం ఎక్కువగా ఉంటుందని, వాటి వల్ల ఊపిరితిత్తుల క్యాన్సర్, నోరు, ముక్కు, స్వరపేటిక, నాలుక, నాసికా సైనస్, అన్నవాహిక, గొంతు, ప్యాంక్రియాస్, ఎముక మజ్జ (మైలోయిడ్ లుకేమియా) ,మూత్రపిండము, గర్భాశయము,అండాశయం, మూత్ర నాళము, కాలేయము, మూత్రాశయం, ప్రేగు మరియు కడుపునొప్పి పొగాకు వాడటం వల్ల కలిగే వ్యాధుల గురించి ప్రజలకు పూర్తిస్థాయిలో వివరించే బాధ్యత వైద్య ఆరోగ్యశాఖ అధికారులు తీసుకోని వివరించాలన్నారు.

ధూమపానం చేసేవారు తమ ఆరోగ్యాన్ని మాత్రమే కాకుండా చుట్టుపక్కల వారి ఆరోగ్యానికి కూడా హాని కలుగుతుందని,క్యాన్సర్, ఊపిరితిత్తులకు సంబంధించిన వ్యాధులు వచ్చే అవకాశం ఉందని తెలిపారు. అదేవిధంగా మండల స్థాయిలో కూడా లైన్ డిపార్ట్ మెంట్ అందరితో మండల టాస్క్ ఫోర్స్ మీటింగ్ ఏర్పాటు చేయాలని సూచించారు. ప్రాథమిక పాఠశాలలు, హైస్కూల్లో పొగాకు ఉత్పత్తులు అమ్మకుండా నిఘా పెట్టాలన్నారు. పొగాకు వల్ల కలిగే రోగాల గురించి పోస్టర్స్ తయారు చేసి అతికించాలన్నారు. కళాకారుల ద్వారా అవగాహన కార్యక్రమాలు విరివిగా చేపట్టాలన్నారు. బస్టాండ్లు, బహిరంగ ప్రదేశాల్లో నిఘా ఉంచాలని తెలియజేశారు. పొగతాగే వారికే కాకుండా పొగ పీల్చే వారికి కూడా క్యాన్సర్ వచ్చే అవకాశం ఎక్కువగా ఉంటుందని తెలిపారు. వీటిని తాగడం వల్ల కలిగే నష్టాలు ఎన్నో ఉన్నాయని ప్రజలకు వివిధ మాధ్యమాల ద్వారా వివరించాలని సూచించారు.

శరీరంలో దాదాపు ప్రతి బాగానికి సంబంధించిన కాన్సర్స్ , గుండె సమస్యలు, స్ట్రోక్, అనేక రకాల లంగ్ కాన్సర్ వ్యాధులకు పొగాకు కారణం అవుతుందని, అయినప్పటికి కొందరు ఆ అలవాటుని మానలేకపోవడం వల్ల మీరు, మీ కుటుంబం, సమాజంపై కూడా ఆ ప్రభావం పడుతుందని సమాచారాన్ని ప్రజలందరికీ వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది అధికారులు గ్రామస్థాయిలో సమావేశాలు నిర్వహించి వివరించాలని సూచించారు.

ఒకవేళ పొగాకు అమ్మితే జరిమానా విధించాలని సూచించారు. ముఖ్యంగా మహిళా సంఘాలకు ధూమపానం తదితర అంశాలపై అవగాహన కల్పించాలని డిఎంహెచ్ఓ స్వరాజ్యలక్ష్మి ని ఆదేశించారు.జిల్లాలో పొగాకు నిషేధాన్ని కఠినంగా అమలు చేసి స్మోకింగ్ ఫ్రీ జిల్లాగా చేయాలని అదనపు కలెక్టర్లు సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. బహిరంగ ప్రదేశాల్లో ధూమపానం చేసే వారి పట్ల కఠినంగా వ్యవహరించి, జరిమానాలు విధించాలని పోలీస్ శాఖ అధికారులకు సూచించారు.

ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ స్వరాజ్యలక్ష్మి, డిఆర్డిఏ పిడి చిన్న ఓబులేష్, డిపిఓ రామ్మోహన్రావు, విద్యాశాఖ అధికారులు, లెక్చరర్లు, వైద్య, ఆరోగ్య శాఖ సిబ్బంది, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మందుల పిచికారీ చేసేటప్పుడు రైతులు జాగ్రత్తలు పాటించాలి.



తెలంగాణ కెరటం మద్దూరు ప్రతినిధి అక్టోబర్(9) దూల్మిట్ట మండలంలోని బైరాన్ పల్లి గ్రామంలో ట్రాక్టర్ బ్రాండ్ ఇన్సెక్టిసైడ్స్ కంపెనీ వారి ఆధ్వర్యంలో మొక్కజొన్న పంటలో టోరి సూపర్ అనే కొత్త గడ్డి మందును రైతుల సమక్షంలో ఆవిష్కరించారు ఈ సందర్భంగా కంపెనీ రీజినల్ మేనేజర్ భీష్మాచారి గారు మాట్లాడుతూ టోరి సూపర్ అనే గడ్డి మందును మొక్కజొన్నలో పిచ్చికారి చేయడం వలన అన్ని రకాల గడ్డి జాతులు చనిపోతాయని అన్నారు మొక్కజొన్న పంటలో గడ్డి మందులు పిచికారి చేసే సమయంలో కలుపు మందు కలుపుకునే విధానం కూడా మార్కెట్లో లో దొరికే వివిధ మందులతో పోలిస్తే చాలా సులువుగా కలుపుకోవచ్చు అని అన్నారు ట్రాక్టర్ బ్రాండ్ ఇన్సెట్ సైడ్ ఇండియా కంపెనీ టోరి సూపర్ అనే మందును ఎకరానికి 600 గ్రాముల చొప్పున ఒక ఎకరానికి వాడుకొని మరియు గడ్డి మందుల పిచికారి చేసే సమయంలో తీసుకోవలసిన జాగ్రత్తలు సూచనలు రైతులకు తెలియజేయడం జరిగింది ఒక ఎకరానికి వాడుకొని మరియు గడ్డి మందుల పిచికారి చేసే సమయంలో తీసుకోవలసిన జాగ్రత్తలు సూచనలు రైతులకు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ట్రాక్టర్ బ్రాండ్ ఇన్సెక్టిసైడ్స్ ఇండియా లిమిటెడ్ కంపెనీ సేల్స్ ఆఫీసర్ గడిపే అనిల్ కుమార్ సేల్స్ ట్రేని ఉపేందర్ మరియు కంపెనీ డీలర్ ఇమ్మడి బాల్ రెడ్డి గారు రైతులు పెద్ద ఎత్తున పాల్గొనడం జరిగింది

## కుటుంబం కోసం, పిల్లల భవిష్యత్తు కోసం ప్రతీ మహిళా కష్టపడాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్



తెలంగాణ కెరటం కామారెడ్డి జిల్లా ప్రతినిధి అక్టోబర్ 9: బుధవారం రోజున కలెక్టరేట్ లో జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో బతుకమ్మ సంబరాలను నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, బతుకమ్మ, దసరా పండుగల సందర్భంగా శు భాకాంక్షలు తెలిపారు. మహిళాశక్తి కార్యక్రమాన్ని ప్రతీ మహిళా సద్వినియోగం చేసుకోవాలని, కుటుంబం, పిల్లల భవిష్యత్తు కోసం కష్టపడి పనిచేయాలని సూచించారు. స్వయం సహాయక బృందాలకు ప్రభుత్వం అందిస్తున్న పథకాలను సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. వ్యాపార రంగంలో రాణించాలని తెలిపారు. బతుకమ్మ కార్యక్ర మంలో మహిళలు పాల్గొనడంఅభినందనీయమన్నారు. అనం తరం ఉత్తమ మహిళా సంఘాలకు కలెక్టర్ బహుమతులను అందించారు. మొదటి బహుమతి బిక్కనూర్ మండలం మహిళా సంఘం, ద్వితీయ బహుమతి మాచారెడ్డి మండలం మహిళా సంఘం, తృతీయ బహుమతి సదాశివ నగర్ మండలం మహిళా సంఘం లకు బహుమతులు సాధించారు. ఈ వేడుకల్లో 10 మండలాలు నుండి సుమారు 200 మంది మహిళలు పాల్గొన్నారు. అంతకుముందు బాన్సువాడ సబ్ కలెక్టర్ కిరణ్మయి మహిళలతో బతుకమ్మ ఆట్లు ఆడారు. తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారులచే బతుకమ్మ పాటలు, ఆటలు ఆడారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ డి.శ్రీనివాస్ రెడ్డి, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి సురేందర్, సి.పి.ఒ. రాజారాం, జిల్లా సంక్షేమ అధికారి బావయ్య, జిల్లా సమైఖ్య అధ్యక్షు రాలు రాజమణి , డి.పి.ఎం. సుధాకర్, తదితరులు పాల్గొన్నారు.

## దుర్గామాతను దర్శించుకున్న నల్లాల ఓదెలు



తెలంగాణ కెరటం, అక్టోబర్ 09, మందమర్రి
మందమర్రి పట్టణంలోని శ్రీ పోలేరు అమ్మ వారి ఆలయం లోని శ్రీ దుర్గ మాత అమ్మ వారిని దర్శించుకుని తీర్ధ ప్రసాదలు స్వీకరించి అన్న దాన కార్యక్రమం లో పాల్లోన్న మాజీ ప్రభుత్వ విప్ నల్లాల ఓదన్నా ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు శాలువలతో సన్మానించారు.
ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ పార్టీ నాయకులు గుడ్డు రమేష్ ,పైడిమల్ల నర్సింగ్ , ఎండీ పాషా , కూకట్ల తిరుపతి యాదవ్ , మహంతి అర్జున్ ,విజ్జి ,మంతని శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# కోరుట్లలో సనాతన ధర్మ రక్షణ బోర్డు ఏర్పాటుకై భారీ ర్యాలీ

### సనాతన ధర్మ పరిరక్షణ బోర్డు ఏర్పాటు అయ్యే వరకు విశ్రమించేది లేదు - సద్గురు మహదేవ్ స్వామీజీ







తెలంగాణ కెరటం, జగిత్యాల ప్రతినిధి, అక్టోబర్ 09 : హైందవ సనాతన ధర్మరక్షణ ప్రత్యేక బోర్డు ఏర్పాటు అయ్యే వరకు విశ్రమించేది లేదని సద్గురు మహాదేవ్ స్వామీజీ స్పష్టం చేశారు. బుధవారం కోరుట్ల పట్టణంలో సనాతన ధర్మ రక్షణ బోర్డు ఏర్పాటుకై భారీ ర్యాలీ నిర్వహించారు. పట్టణంలోని శ్రీ వెంకటేశ్వర ఆలయం సమీపంలో ర్యాలీ ప్రారంభానికి ముందు కోరుట్ల శాసనసభ్యులు కల్వకుంట్ల సంజయ్ కుమార్ హాజరై మీరు చేస్తున్న కార్యక్రమం చాలా చక్కని ఆలోచన అని మద్దతు తెలిపారు. అనంతరం శ్రీ వెంకటేశ్వర ఆలయం నుండి బయలుదేరిన సనాతన ధర్మ రక్షణ బోర్డ్ ర్యాలీలు ప్రత్యేక గుర్రపు రథం పైన మహాదేవ్ ధర్మపీఠం గుడిమెట్ సద్గురు మహాదేవ్, జగదీశ్వర ఆశ్రమ అధిపతులు జగదీశ్వరానంద గిరి స్వామి, భగవాన్ శ్రీ సత్య నంద మహర్షి ఆశ్రమం చింతకుంట స్వామీజీ విశాఖ తీర్థ స్వామిలకు ప్రత్యేక రథంపై వారిని కూర్చోబెట్టి వేల సంఖ్యలో హైందవులు ర్యాలీగా బయలుదేరి వెళ్ళారు. భారతదేశంలో తప్పకుండా హైందవ సనాతన ధర్మ పరిరక్షణ బోర్డు ఏర్పాటు కావాలని స్లొగన్స్ తో హైందవ బాంధవులు కాషాయ జెండా చేతబట్టి మెడలో ధర్మ పరిరక్షణ కండువా వేసుకొని గాంధీ రోడ్ గుండా కొత్త బస్టాండ్ వరకు వెళ్లి అక్కడ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసిన అనంతరం వారు ప్రసంగించారు. సనాతన ధర్మం ఎంతో ప్రాచీనమైనదని దానిని కాపాడుకునే హక్కు ప్రతి ఒక్క హైందవుడిపై ఉందని, రాష్ట్రంలో దేశంలో దేవాలయాలకు రక్షణ లేకుండా పోయిందని దేవాలయాల భూములు అన్యాక్రాంతమైపోతు న్నాయని, ప్రభుత్వాలు మారిన పాలకులు హైందవ జాతి పరిరక్షణ కొరకు కృషి చేయకపోవడం శోచనీయమని ఆవేదన వ్యక్తం చేశారు. దేవాలయాలలో హైందవులు వేసిన డబ్బులు హైందవులకే చెందాలని, ప్రతి దేవాలయంలో పని చేసేవారు హైందవులే ఉండాలని, మన ధర్మానికి ఎక్కడ ఇబ్బందులు ఎదురైనా ముక్తకంఠంతో అందరూ ఎదురించాలని పిలుపునిచ్చారు. అహింస పరమో ధర్మః ధర్మ హింస తదైవచ ఇంత చక్కని శ్లోకానికి అర్థాన్ని కొంత మంది స్వార్థపూరిత రాజకీయ నాయకులు మార్చివేశారని, హైందవ జాతి చాలా శాంతియుతంగా ఉంటుందని కానీ ధర్మానికి ఆపద కలిగినప్పుడు ధర్మ హింస తదైవచ ధర్మాన్ని కాపాడే క్రమంలో ఎలాంటి యుద్ధానికైనా వెనకాడకూడదని అందులోని పరమార్థం ఉందన్న విషయాన్ని గుర్తు చేశారు. మన దేవుళ్ల చేతిలో ఆయుధాలు ఎందుకుంటాయి ఆయుధ పూజ చేస్తాం నరకాసురుని వధిస్తాం ధర్మానికి ఆపద వచ్చినప్పుడు ధర్మ రక్షణ పరిరక్షణ కోసం అవసరం వచ్చినప్పుడు ఆయుధాలను వాడుకోవాలని మన ధర్మంలోని ఉందని పేర్కొన్నారు. హైందవులందరూ సనాతన ధర్మ పరిరక్షణ బోర్డు ఏర్పాటు అయ్యేవరకు కలసికట్టుగా పోరాడవలసిన అవసరం ఉందని హైందవ బాంధవులచే ప్రతిజ్ఞ చేయించారు. బస్టాండ్ నుండి ర్యాలీగా రెవెన్యూ డివిజనల్ కార్యాలయం లో హైందవ పరిరక్షణ బోర్డు ఏర్పాటు చేయాలని వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సనాతన ధర్మ పరిరక్షణ బోర్డు కన్వీనర్ వొడ్నాల రామారావు, మంచాల జగన్, కొండబత్తిని అమర్ నాథ్ తదితరులు పాల్గొన్నారు.

## పెండింగ్ లో ఉన్న ల్యాండ్ రెగ్యులేషన్ పథకం క్రింద ఉన్న దరఖాస్తులను వెంటనే పరిశీలించాలి

-జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్




తెలంగాణ కెరటం కామారెడ్డి జిల్లా ప్రతినిధి అక్టోబర్ 9:
బుధవారం రోజున కలెక్టరేట్ సమావేశ మందిరంలో సంబంధిత అధికారులు, రెవిన్యూ, పంచాయతీ, నీటి పారుదల శాఖల సిబ్బంది తో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఎల్.ఆర్.ఎస్. పథకం క్రింద వచ్చిన అర్జీలను పరిశీలించి క్షేత్ర పర్యటనలు చేసి ఆయా భూములను సర్వే నెంబర్ ల వారీగా పరిశీలించాలని తెలిపారు. పెండింగ్ లో ఉన్న దరఖాస్తులను వెంటనే పరిష్కరించేందుకు చర్యలు చేపట్టాలని అన్నారు. వచ్చే వారంలో మళ్ళీ సమావేశం ఏర్పాటు చేయడం జరుగుతుందని, అప్పటి లోగా క్షేత్ర పర్యటనలు చేసి ఇంప్రూవ్మెంట్ కనబరచాలని తెలిపారు. మండలాలు, మున్సిపాలిటీ లో వారీగా కలెక్టర్ సమీక్షించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ డి.శ్రీనివాస్ రెడ్డి, బాన్సువాడ సబ్ కలెక్టర్ కిరణ్మయి, ఇరిగేషన్ సి.ఈ. శ్రీనివాస్, ఆర్డీఓ లు రంగనాథ్ రావు, ప్రభాకర్, జిల్లా పంచాయతీ అధికారి శ్రీనివాస్ రావు, జిల్లా సంక్షేమ అధికారి బావయ్య, డీటీసీపీ , మండల పరిషత్ అధికారులు, రెవిన్యూ ఇన్స్పెక్టర్లు, ఇరిగేషన్ ఏఈఈ లు, మున్సిపల్ కమిషనర్లు, తదితరులు పాల్గొన్నారు.

## దుర్గామాత అమ్మవారి సన్నిధిలో హెూమం



తెలంగాణ కెరటం మద్దూరు ప్రతినిధి అక్టోబర్(9).దూల్మిట్ట మండలంలోని జాలపల్లి గ్రామంలో గ్రామ మాజీ సర్పంచ్ దంపతులు చొప్పరి వరలక్ష్మీ సాగర్,దుర్గామాత అమ్మవారి సన్నిధిలో హెూమం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామ ప్రజలు ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో అష్టఐశ్వర్యాలతో విరసిల్లాలని పశుసంపద చల్లగా ఉండాలని పంటలు బాగాపండాలని అని అన్నారు. అమ్మవారికి గ్రామస్తులు ఘనంగా పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్థులు పాల్గొన్నారు.

## దుర్గామాత అనుగ్రహంతో ప్రజలందరూ బాగుండాలి

### ఎగ్రీన్ వేస్ బయో ఇథనల్ కంపెనీ ఎండి రాజీవ్ చడ్డా



తెలంగాణ కెరటం, బెజ్జంకి ప్రతినిధి అక్టోబర్ 09 :దుర్గా దేవి నవరాత్రి ఉత్సవాలలో భాగంగా మండలంలోని గుగ్గిళ్ల గ్రామంలోని పోచమ్మ గుడి వద్ద ఏర్పాటు చేయబడిన దుర్గా మాత మండపం వద్ద అన్నదాన ప్రసాద వితరణ కార్యక్రమానికి గ్రీన్ వేస్ బయో ఎనర్జీ ప్రైవేట్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ రాజీవ్ చడ్డా, డైరెక్టర్ కందుల రాంరెడ్డి హాజరై అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. గ్రామంలోని దుర్గా మాత మండపాలకు 15 వేల రూపాయల చొప్పున మొత్తం ఐదు మండపాల నిర్వాహకులకు 75 వేల రూపాయలు విరాళంగా అందజేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా రాజీవ్ చడ్డా మాట్లాడుతూ గ్రామంలో అమ్మవారి దయ, కృపా కటాక్షలతో ప్రజలు, పంటలు, పరిశ్రమలు సుభిక్షంగా ఉండాలని వారు కోరుకున్నారు. అనంతరం నవరాత్రి ఉత్సవ కమిటీ సభ్యులు కంపెనీ వారిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో గ్రీన్ వేస్ బయో ఇథనల్ ఎండి రాజీవ్ చడ్డా తో పాటుగా డైరెక్టర్ రాంరెడ్డి, అడ్మిన్ జీ.ఎం తులసి శంకర్, లైజన్ ఆఫీసర్ గౌతమ్, ప్రాజెక్ట్ మేనేజర్ సమీమ్, యువకులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## మండలంలో బతుకమ్మ కుంటను పరిశీలించిన అధికారులు..



తెలంగాణ కెరటం బచ్చన్నపేట మండలం అక్టోబర్ 09 జనగామ జిల్లా బచ్చన్నపేట మ డలంలోని పలు గ్రామాల్లో ఎస్సై షేక్ హమీద్ , ఎంపీడీవో, లు కలిసి బచ్చన్నపేట మండలంలోని బతుకమ్మ ను ఆడుకునే ప్రదేశాలను మరియు నిమర్జించే ప్రదేశాలను పరిశీలించి పలు ఏర్పాట్లను చేశారు, అనంతరం ఎస్ఐ మాట్లాడుతూ మండల ప్రజలకు బతుకమ్మ దసరా శుభాకాంక్షలు తెలుపుతూ అందరూ సుఖసంతోషాలతో పండుగను జరుపుకోవాలని అన్నారు, మహిళలు బంగారు ఆభరణాల విషయంలో జాగ్రత్తగా ఉండాలని,ఎలాంటి ఘటనలు జరగకుండా జాగ్రత్త పడాలని, అనుమానిత వ్యక్తులు కనిపించిన 100కు డయల్ చేయాలని మరియు నేరుగా బచ్చన్నపేట పోలీస్ వారికి సమాచారం అందియాలని ప్రజల్ని కోరారు,

## జ్వాలాముఖి యజ్ఞం నిర్వహణ...



(అక్టోబర్ 09 తెలంగాణ కెరటం జుక్కల్ ప్రతినిధి) సంగారెడ్డి జిల్లా లోని ఎడ్లరేగడి తండాలో మధుర గీరిజన తెగకు సంబంధించిన ఎంతో పవిత్రమైన జ్వాలాముఖి యజ్ఞం నిర్వహించడం జరుగుతుంది ప్రతి సంవత్సరం, ఈ పవిత్ర కార్యక్రమంలో జహీరాబాద్ ఎంపి సోదరుడు నగేష్ షెట్కార్ వీరితో పాటు పెద్ద కొడప్గల్ మాజీ సొసైటీ చైర్మన్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ లీడర్ కుమార్ సింగ్ కుమారులు బాల్ సింగ్, ప్రతాప్ సింగ్,మరియు పార్టీ కార్యకర్తలు పాల్గోన్నారు...






## బిగ్గెస్ట్ ఐపీఓ రెడీ: 15 నుంచి హ్యుందాయ్ మోటార్ పబ్లిక్ ఇష్యూ

దిల్లీ: దేశంలో అతిపెద్ద ఐపీఓకు రంగం సిద్ధమైంది. దక్షిణ కొరియాకు చెందిన ప్రముఖ కార్ల తయారీ కంపెనీ హ్యుందాయ్ అనుబంధ హ్యుందాయ్ మోటార్ ఇండియా లిమిటెడ్ (ఐపీఓ అక్టోబర్ 15 నుంచి ప్రారంభం కాబోతోంది.ఒక్కో షేరుకు ధరల శ్రేణిని రూ.1865-1960గా నిర్ణయించినట్లు కంపెనీ బుధవారం వెల్లడించింది. ఇప్పటి వరకు ఎల్ఐసీనే (రూ.21వవేల కోట్లు) అతిపెద్ద ఐపీఓగా ఉండగా..

హ్యుందాయ్ మోటార్ దాన్ని అధిగమించనుంది. గరిష్ఠ ధరల శ్రేణి వద్ద రూ.27,870 కోట్లు సమీకరించనుంది. హ్యుందాయ్ ఐపీఓ అక్టోబర్ 15న ప్రారంభమై.. 17న ముగియనుంది. యాంకర్ ఇన్వెస్టర్లకు ఒక రోజు ముందుగానే అంటే 14న సబ్‌స్క్రిప్షన్ విండో తెరుచుకోనుంది. ఐపీఓలో భాగంగా 14,21,94,700 ఈక్విటీ షేర్లను హ్యుందాయ్ మోటార్ ప్రమోటర్లు విక్రయించనున్నారు. రూ.1.6 లక్షల కోట్ల మార్కెట్ విలువతో ఐపీఓకు వస్తోంది. తాజా షేర్లను జారీ చేయడం లేదు. రిటైల్ ఇన్వెస్టర్లు కనీసం ఒక లాట్ (ఇందులో ఏడు షేర్లు ఉంటాయి) కొనుగోలు చేయాల్సి ఉంటుంది. అంటే ఒక్కో లాట్ కొనుగోలుకు రూ.13,720 వెచ్చించాల్సి ఉంటుంది. గరిష్ఠంగా 14 లాట్లు కొనుగోలు చేయొచ్చు. బీవైడీ నుంచి 7 ఈవీ.. సింగిల్ ఛార్జ్‌తో 530%ఖవీభారత్‌లో 1996 నుంచి కార్యకలాపాలు నిర్వహిస్తున్న హ్యుందాయ్ మోటార్.. మారుతీ సుజుకీ తర్వాత రెండో అతిపెద్ద కార్ల తయారీ కంపెనీగా ఉంది. దేశీయంగా 13 మోడళ్లను విక్రయిస్తోంది. దేశవ్యాప్తంగా 1366 సేల్స్ పాయింట్లు, 1550 సర్వీసు పాయింట్లు ఉన్నాయి. 2024 మార్చి 31 నాటికి దాదాపు 12 మిలియన్ పాసింజర్ వాహనాలను (ఎగుమతులతో కలిపి) విక్రయించింది. మార్కెట్‌లో ఐపీఓల భూమ్ కొనసాగుతున్న వేళ హ్యుందాయ్ మోటార్ ఐపీఓకు వస్తుండడం గమనార్హం. ఈ ఏడాదిలో ఇప్పటికే 63 కంపెనీలు రూ.64 వేల కోట్లను సమీకరించాయి.

## ఒప్పో దీపావళి సేల్..

### ఫోన్లపై ఆఫర్లతో పాటు ?10లక్షలు గెలుచుకొనే ఛాన్స్



చైనాకు చెందిన ప్రముఖ మొబైల్ తయారీ సంస్థ ఒప్పోభారత్‌లో దీపావళి సేల్‌ను ప్రారంభించింది. ప్రత్యేక డిస్కౌంట్లతో ఈ డీల్ తీసుకొచ్చింది.ఎంపిక చేసిన వాటి కొనుగోళ్లపై క్యాష్ ప్రైజ్‌లు, ఒప్పో ఫైండ్ ఎన్3 ఫ్లిప్ ఫోన్లను అందించనుంది

. నో కాస్ట్ ఈఎంఐ, జీరో డౌన్ పేమెంట్, జీరో ప్రాసెసింగ్ ఫీ, ఇన్‌స్టంట్ క్యాష్‌బ్యాక్ ఇవ్వనున్నట్లు పేర్కొంది. ఇప్పటికే ఈ సేల్ ప్రారంభమైంది. నవంబర్ 7 వరకు అందుబాటులో ఉంటుంది.
" పే జీరో, వర్రీ జీరో, విన్ రూ.10 లక్షలు" పేరిట దీపావళి సేల్‌ను ఒప్పో తీసుకొచ్చింది. ఈ సేల్‌లో ఒప్పో రెనో 12 ప్రో 5జీ, ఒప్పో ఎఫ్27 ప్రోం 5జీ ఫోన్లపై 12 నెలల నో కాస్ట్ ఈఎంఐ సదుపాయం అందిస్తోంది. కోటక్ బ్యాంక్, టీవీఎస్ ఫైనాన్స్, హెచ్‌డీబీ ఫైనాన్స్, ఐడీఎఫ్‌సీ ఫస్ట్ బ్యాంక్, బజాజ్ ఫైనాన్స్ యూజర్లకు ఆరు నుంచి తొమ్మిది నెలల పాటు జీరో ప్రాసెసింగ్ ఫీ, ఏడాది పాటు జీరో డౌన్ పేమెంట్ సదుపాయం అందిస్తోంది. హెచ్‌డీఎఫ్‌సీ, ఐసీఐసీఐ, ఎస్‌బీఐ, బీఓబీ, ఐడీఎఫ్‌సీ ఫస్ట్ బ్యాంక్, కోటక్, ఏయూ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్, ఆర్‌బీఎల్, డీబీఎస్, ఫెడరల్ బ్యాంక్ యూజర్లకు 10శాతం ఇన్‌స్టంట్ డిస్కౌంట్ పొందొచ్చని తెలిపింది.

## ఛాంపియన్స్ ట్రోఫీ 2025 ఫైనల్ వేదిక మార్పు



ఛాంపియన్స్ ట్రోఫీ 2025 సన్నాహాల్లో పాకిస్థాన్ క్రికెట్ బోర్డు బిజీగా ఉంది. ఈ ఐసీసీ టోర్నీ వచ్చే ఏడాది ప్రారంభంలో జరగనుంది. అయితే, టీమ్ ఇండియా భాగస్వామ్యానికి సంబంధించి ఇప్పటికీ పరిస్థితి స్పష్టంగా లేదు. 2008 నుంచి భారత జట్టు పాకిస్థాన్‌లో పర్యటించలేదు. ఇలాంటి పరిస్థితుల్లో 2025 ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీ కోసం భారత క్రికెట్ జట్టు పాకిస్థాన్ వెళ్లే అవకాశాలు చాలా తక్కువ. ఇదిలా ఉంటే, ఛాంపియన్స్ ట్రోఫీ ఫైనల్‌కు సంబంధించి ఒక పెద్ద అప్‌డేట్ బయటకు వచ్చింది. ఈ టోర్నీ చివరి మ్యాచ్ పాకిస్థాన్ వెలుపల నిర్వహించే అవకాశం ఉంది. భారత్ వర్సెస్ పాకిస్తాన్ మధ్య సంబంధాలు చాలా కాలంగా బాగా లేవు. దీని కారణంగా భారత జట్టు ఈ దేశంలో పర్యటించలేదు. ఈ కారణంగా, రెండు జట్ల మధ్య ఎటువంటి సిరీస్‌లు జరగడం లేదు. ఐసీసీ టోర్నమెంట్లు, ఆసియా కప్ సమయంలో మాత్రమే భారత్ వర్సెస్ పాకిస్తాన్ మధ్య మ్యాచ్‌లు జరుగుతాయి. టెలిగ్రాఫ్ నివేదిక ప్రకారం, ఈ టోర్నమెంట్‌ను హైబ్రిడ్ మోడల్‌లో ఆడవచ్చు. ఈ టోర్నీ చివరి మ్యాచ్ లాహోర్‌లో జరగనుంది. అయితే, టీమ్ ఇండియా ఫైనల్ చేరితే ఫైనల్ మ్యాచ్ కూడా పాకిస్థాన్ బయటే జరగడంతో ఈ మ్యాచ్ దుబాయ్‌లోనే జరిగే అవకాశం ఉంది. ఇటువంటి పరిస్థితిలో, టీమ్ ఇండియా తన గ్రూప్ దశ మ్యాచ్‌లన్నింటినీ పాకిస్తాన్ వెలుపల ఆడుతుంది. సెమీ-ఫైనల్‌కు చేరుకున్న తర్వాత కూడా వేదికలో మార్పులు చేయవచ్చని నమ్ముతారు. ప్రస్తుతం రెండు సెమీఫైనల్‌లు పాకిస్థాన్‌లో మాత్రమే జరగాల్సి ఉంది. 2023 ఆసియా కప్‌కు ఆతిథ్యం కూడా పాకిస్థాన్‌కే దక్కింది. అయితే అప్పటికి కూడా భారత జట్టు పాకిస్థాన్‌లో పర్యటించలేదు. టోర్నమెంట్‌ను హైబ్రిడ్ మోడల్‌లో నిర్వహించారు. టీమిండియా తన అన్ని మ్యాచ్‌లను శ్రీలంకలో ఆడింది.

## రూట్ ఏకంగా 18 సెంచరీలు బాదాడు..!



ఇంగ్లండ్ స్టార్ బ్యాటర్ జో రూట్ టెస్ట్ క్రికెట్‌లో తన డ్రీమ్ రన్‌ను కొనసాగిస్తున్నాడు. రూట్ గత మూడేళ్ల కాలంలో 16 హాఫ్ సెంచరీలు, 18 సెంచరీల సాయంతో 4600 పైచిలుకు పరుగులు చేశాడు. 2021 నుంచి టెస్ట్‌ల్లో ఇన్ని సెంచరీలు కాని, ఇన్ని పరుగులు కాని ఏ ఆటగాడూ చేయలేదు. ప్రస్తుత తరంలో అత్యుత్తమ ఆటగాళ్ళుగా చెప్పుకునే కోహ్లి, విలియమ్సన్, స్టీవ్ స్మిత్ సైతం? రూట్ చేసినన్ని సెంచరీలు కాని, పరుగులు కాని చేయలేకపోయారు


. రూట్ తాజాగా పాక్‌పై సెంచరీ చేసి తన సెంచరీల సంఖ్యను 35కు పెంచుకున్నాడు. ఈ సెంచరీ అనంతరం సోషల్‌మీడియాలో ఓ ఆసక్తికర గణాంకం చక్కర్లు కొడుతుంది. 2021 ఆరంభంలో రూట్ కేవలం 17 సెంచరీలు మాత్రమే చేస్తే.. అప్పుడు కోహ్లి సెంచరీల సంఖ్య 27గా ఉండింది. అదే ఇప్పుడు (2024లో) టెస్ట్‌ల్లో కోహ్లి సెంచరీల సంఖ్య 29గా ఉంటే.. రూట్ సెంచరీల సంఖ్య ఏకంగా 35కు చేరుకుంది. ఈ ఫిగర్స్‌ను సగటు టీమిండియా అభిమాని జీర్ణించుకోలేనప్పటికీ ఇది నిజం. ఈ గణాంకాలను బట్టి చూస్తే రూట్ ఏ రేంజ్‌లో సెంచరీల మోత మోగిస్తున్నాడో ఇట్టే అర్థమ వుతుంది. రూట్ ఈ మధ్యకాలంలో కోహ్లి ఒక్కడికే కాదు ఫాబ్‌లో మిగతా ఇద్దరికి (విలియమ్సన్, స్టీవ్ స్మిత్) కూడా కంటిమీద కునుకు లేకుండా చేస్తున్నాడు. 2021లో స్టీవ్ సెంచరీల సంఖ్య 26గా ఉంటే ప్రస్తుతం అతని సెంచరీల సంఖ్య 32గా ఉంది. 2021లో విలియమ్సన్ సెంచరీల సంఖ్య 24గా ఉంటే ఇప్పుడు అతని సెంచరీల సంఖ్య 32గా ఉంది. కోహ్లితో పోలిస్తే సెంచరీల విషయంలో విలియమ్సన్, స్టీవ్ స్మిత్ కాస్త మెగ్గానే కనిపిస్తున్నా, రూట్ ఈ ఇద్దరికి కూడా అందనంత ఎత్తుకు ఎదుగుతున్నాడు.

## అంతర్జాతీయ టీ20లకు వీడ్కోలు పలికిన మహ్మదుల్లా



టీమిండియాతో రెండో టీ20 మ్యాచ్‌కు ముందు బంగ్లాదేశ్ మాజీ కెప్టెన్ మహ్మదుల్లా సంచలన నిర్ణయం తీసుకున్నాడు. అంతర్జాతీయ టీ20లకు వీడ్కోలు పలుకుతున్నట్లు 38 ఏళ్ల మహ్మదుల్లా ప్రకటించాడు. అక్టోబర్ 12న హైదరాబాద్ వేదికగా భారత్‌తో జరిగే మూడో టీ20నే చివరిది అని చెప్పాడు. ఇక తాను వన్డే ప్రపంచకప్ 2027 కోసం సన్నదమవుతానని పేర్కొన్నాడు. మహ్మదుల్లా 2021లోనే టెస్ట్ క్రికెట్‌కు వీడ్కోలు పలికాడు. నిజానికి టీ20 ప్రపంచకప్ 2024 ముగిసిన వెంటనే రిటైర్మెంట్ ప్రకటించాలని మహ్మదుల్లా భావించాడు. కానీ.. బంగ్లాదేశ్ క్రికెట్ బోర్డు మేనేజ్‌మెంట్ కోరిక మేరకు ఇప్పటివరకు కొనసాగాడు. 2007లో టీ20ల్లోకి అరంగేట్రం చేసిన అతడు బంగ్లా తరఫున 138 టీ20లు ఆడాడు. పొట్టి ఫార్మాట్‌లో 2394 పరుగులు చేయగా.. ఇందులో 8 హాఫ్ సెంచరీలు ఉన్నాయి. ఇక బౌలింగ్‌లో 40 వికెట్లు తీసాడు. టీ20ల్లో బంగ్లాదేశ్ తరఫున అత్యధిక పరుగులు, అత్యధిక టీ20లు ఆడిన ఆటగాడిగా మహ్మదుల్లా రికార్డుల్లో నిలిచాడు. 'టీ20 క్రికెట్ నుంచి రిటైర్ అవుతున్నాను. టీమిండియాతో జరిగే మూడో టీ20నే చివరి మ్యాచ్. భారత్ వచ్చే ముందే ఈ నిర్ణయం తీసుకున్నాను. నా కుటుంబం, సన్నిహితులతో చర్చించాను. బంగ్లాదేశ్ కోచ్, కెప్టెన్, సెలెక్టర్, ప్రెసిడెంట్‌కు విషయం చెప్పాను. టీ20 ఫార్మాట్‌కు వీడ్కోలు పలికేందుకు ఇదే సరైన సమయంగా భావించా. మరో మూడేళ్లలో వన్డే ప్రపంచకప్ జరగనుంది. వన్డే క్రికెట్‌పై ఫోకస్ చేస్తా' అని మహ్మదుల్లా చెప్పాడు.
...

# వార్-2లో విలన్‌గా ఎన్టీఆర్




తారక్ లేటెస్ట్ ఫిల్మ్ 'దేవర' హిట్టవ్వడంతో ఆయన మరింత జోష్‌లో సినిమాలు చేస్తున్నారు. ప్రస్తుతం ఆయన ప్రశాంత్ నీల్ ఎన్‌టిఆర్31తో పాటు యశ్ రాజ్ ఫిల్మ్స్‌ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న వైఆర్‌ఎఫ్ స్పై యూనివర్స్ లోని వార్ 2 సినిమాలో పనిచేస్తున్నాడు. బాలీవుడ్ స్టార్ హీరో హృతిక్ రోషన్ హీరోగా తెరకెక్కుతున్న ఈ చిత్రంలో ఎన్టీయార్ విలన్‌గా నటిస్తున్నారు. ఈ సినిమాలో తారక్ -హృతిక్ రోషన్‌కు మధ్యలో భారీ యాక్షన్ ప్యాక్‌డ్ సీక్వెన్సెస్ ప్లాన్ చేస్తున్నారు. ఈ యాక్షన్ సీక్వెన్స్‌కి సంబంధించిన ఓ అప్డేట్ బయటకొచ్చింది.. స్పై యూనివర్స్‌లో భాగంగా నిర్మిస్తున్న ఈ ఫిల్మ్ షూటింగ్ శరవేగంగా కొనసాగుతోంది. ఇప్పటికే సినిమా మేజర్ పోర్షన్ షూటింగ్ పూర్తయింది. ఎన్టీయార్, హృతిక్ రోషన్ మధ్య జరగనున్న యాక్షన్ ప్యాక్‌డ్ క్లైమాక్స్ ఒక్కటి ఇంకా బాకీ ఉంది. దీంతో వచ్చే ఏడాది నవంబర్‌లో ఈ పార్ట్‌ని చిత్రీకరించడానికి సినీ యూనిట్ సిద్ధమైంది. ప్రత్యేకమైన డైట్‌ని పాటిస్తూ ఇద్దరు హీరోలు కండలు తిరిగిన శరీరాన్ని సిద్ధం చేసుకుంటున్నారు. అలాగే వీరిద్దరి మధ్య 'హ్యాండ్ టూ హ్యాండ్' ఫైట్ సీక్వెన్సెస్ కూడా ఉండనున్నాయట. ఆర్‌ఆర్‌ఆర్ సినిమా తర్వాత గ్లోబల్ స్టార్ అవతారమెత్తిన తారక్‌కి ఇది బాలీవుడ్ డెబ్యూ కావడం విశేషం. అసాధారణమైన యాక్టింగ్, పవర్ ఫుల్ డైలాగ్ డిక్షన్, స్టైలిష్ డ్యాన్సులతో సకలవల్లభుడి గా తెలుగు ప్రేక్షకులకు మాత్రమే పరిమితమైన తారక్ ని బాలీవుడ్ తొలిసారి విట్ నెస్ చేయబోతుంది. డైరెక్టర్ ఆయాన్ ముఖర్జీ ఎన్టీయార్‌ని ఎలా ఉపయోగించుకొన్నాడని సర్వత్రా ఆసక్తి నెలకొంది. వైఆర్‌ఎఫ్ స్పై యూనివర్స్‌లో భాగంగా దర్శక నిర్మాత ఆదిత్యా చోప్రా ఇప్పటికే ఏక్తా టైగర్, టైగర్ జిందా హై, వార్, పఠాన్ సినిమాలని ఇన్‌క్లూడ్ చేశాడు. ఫ్యూచర్‌లో టైగర్ 3, ఆల్ఫా, పఠాన్ 2, టైగర్ వర్సెస్ పఠాన్ చిత్రాలను ప్లాన్ చేస్తున్నాడు.

# త్వరలోనే బాహుబలి పెళ్లి...!

బాహుబలి ఫ్రాంఛైజీతో గ్లోబల్ స్టార్‌గా మారిన ప్రభాస్ ప్రస్తుతం బ్యాక్ టు బ్యాక్ సినిమాలతో అభిమానులను ఎంటర్‌టైన్ చేసే పనిలో ఫుల్ బిజీగా ఉన్నాడని తెలిసిందే. టాలీవుడ్ మోస్ట్ ఎలిజిబుల్ బ్యాచ్‌లర్ ఎవరంటే ఒక్క క్షణం కూడా ఆలోచించకుండా ప్రభాస్ పేరు చెప్పేస్తారు. ఇంతకీ స్టార్ యాక్టర్ ఎప్పుడు పెండ్లి పీటలెక్కబోతున్నాడన్నది మాత్రం ప్రశ్నగానే మిగిలిపోతుంది. త్వరలోనే వెడ్డింగ్ అంటూ నెట్టింట వార్తలు హల్ చల్ చేస్తున్నా.. దీనిపై అధికారికంగా క్లారిటీ రావడం లేదు. అయితే తమ ఫేవరేట్ హీరో ఎప్పుడు ఓ ఇంటివాడు కాబోతున్నాడన్న దానిపై ఆసక్తికర వార్త తెరపైకి వచ్చింది. ప్రభాస్ పెద్దమ్మ శ్యామలాదేవి ఇటీవలే విజయవాడలోని కనకదుర్గ ఆలయాన్ని సందర్శించింది.అభిమానులు ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న ప్రభాస్ వెడ్డింగ్ అనౌన్స్‌మెంట్ త్వరలోనే ఉంటుంని చెప్పింది శ్యామలా దేవి. అయితే ఇంతకీ ఎవరా అమ్మాయనేది మాత్రం చెప్పలేదు. ప్రభాస్ ప్రస్తుతం కల్కి 2898 ఏడీ సీక్వెల్, సలార్ 2, రాజా సాబ్ సినిమాలతో బిజీగా ఉన్నాడు. ఇవే కాకుండా స్పిరిట్, కన్నప్ప, ఫౌజీ చిత్రాలు కూడా ప్రభాస్ ఖాతాలో ఉన్నాయి. మరి ప్రభాస్ నుంచి పెండ్లి ప్రకటన ఎప్పుడుంటుందనేది సర్వత్రా ఆసక్తిగా మారింది.





# యానిమల్‌తో ప్రశంసలు ..విమర్శలూ ఎదుర్కొన్నా

నటి తృప్తి డిమ్రి వెల్లడి

యానిమల్' మూవీతో ఒక్కసారిగా ఫేమ్ సొంతం చేసుకున్ననటి త్రిప్తి డిమ్రి ఆ సినిమా తర్వాత ఆమెకు బాలీవుడ్‌లో వరుస అవకాశాలు దక్కాయి. తన తదుపరి చిత్రం 'విక్కీ విద్య కా వో వాలా వీడియో' ప్రమోషన్స్‌లో భాగంగా ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న ఆమె.. 'యానిమల్' తర్వాత తాను ఎదుర్కొన్న సవాళ్ల గురించి మాట్లాడారు. ఆ సినిమా వల్ల ఫేమ్ మాత్రమే కాదు విపరీతమైన విమర్శలు చూశానని అన్నారు.

యానిమల్' విడుదలయ్యాక ఎన్నో విమర్శలు ఎదుర్కొన్నా. జోయాగా యాక్ట్ చేసినందుకు నన్ను చాలామంది తిట్టారు. సోషల్‌మీడియా వేదికగా పలువురు నెటిజన్లు అసభ్యంగా ట్రోల్ చేశారు. వాటిని ఎలా తట్టుకోవాలో అర్థం కాలేదు. అలాంటి విమర్శలు ఎదుర్కొంటానని ఎప్పుడూ అనుకోలేదు. ఎంతో బాధపడ్డా. మానసికంగా ఆవేదనకు గురయ్యా. దానినుంచి బయటకు రావడం కోసం మూడు రోజుల పాటు ఏడుస్తూనే ఉన్నా. దానివల్ల బాధ కాస్త తగ్గింది. మనసు శాంతించింది. ఆ సమయంలో నా సోదరి ఎంతో సపోర్ట్‌గా నిలిచింది. నువ్వు ఏం చేశావో నీకు తెలుసు. కాబట్టి ఇతరుల మాటలు పట్టించుకోకు అని ధైర్యం చెప్పిందని తెలిపారు. రణ్‌బీర్ కపూర్, రష్మిక జంటగా సందీప్‌రెడ్డి వంగా దర్శకత్వం వహించిన చిత్రం 'యానిమల్'. యాక్షన్ డ్రామా ఫిల్మ్‌గా ఇది తెరకెక్కింది. జోయాగా అలరించారు త్రిప్తి డిమ్రి. కథలో భాగంగా ఆమెపై కొన్ని ఇంటిమేట్ సీన్స్ చిత్రీకరించారు. ఆ సీన్స్‌పై పలువురు అభ్యంతరం వ్యక్తంచేసిన విషయం తెలిసిందే. ఈ సినిమా తర్వాత త్రిప్తికి దేశవ్యాప్తంగా అభిమానులు ఏర్పడ్డారు. 'నేషనల్ క్రష్' అని ట్యాగ్ ఇచ్చారు. అభిమానులు చూపిస్తోన్న ప్రేమపై గతంలో ఓ సందర్భంలో మాట్లాడారామె. 'బాలీవుడ్‌లో కెరీర్ మొదలుపెట్టి దాదాపు ఏడేళ్లు అయ్యింది. అందుకు సంతోషంగా ఉన్నా. గొప్ప నటీనటులు, దర్శకులతో వర్క్ చేస్తానని కెరీర్ ఆరంభంలో ఎప్పుడూ అనుకోలేదు. 'లైలా మజ్ను' తర్వాత నటనలో శిక్షణ తీసుకొన్నా. ప్రేక్షకులు నా నటనతో కనెక్ట్ అవుతున్నారని చెప్పారు.

# ఫీమేల్ లీడ్ రోల్‌గా సంయుక్త మూవీ




క్లాప్ కొట్టిన నటుడు దగ్గుబాటి రానా భీమ్లా నాయక్' సినిమాలో పవన్ కళ్యాణ్, నిత్యా మీనన్ ఒక జంటగా నటిస్తే.. మరో జంటగా రానా దగ్గుబాటి, సంయుక్త నటించారు. ఈ సినిమాలో నిత్యామీనన్ పాత్రకు ఎంత ప్రాముఖ్యత ఉంటుందో అంతే ప్రాముఖ్యత సంయుక్త పాత్రకు కూడా ఉంటుంది. ఆ పాత్రలు వారిద్దరికీ మంచి పేరునే తెచ్చిపెట్టాయి. ఇక ఇప్పటి వరకు హీరోల పక్కన నటిస్తూ సక్సెస్ అందుకుంటున్న సంయుక్త తొలిసారి ఫిమేల్ సెంట్రిక్ యాక్షన్ థ్రిల్లర్‌తో తన సత్తా చాటేందుకు సిద్ధమైంది. ఆమె ప్రధాన పాత్రలో నటించబోతున్న చిత్రం బుధవారం పూజా కార్యక్రమాలతో ప్రారంభమవగా.. ఈ సినిమాకు క్లాప్‌ను 'భీమ్లా నాయక్'లో తనకు భర్తగా నటించిన రానా దగ్గుబాటి కొట్టారు. ఈ సినిమా వరుస బ్లాక్‌బస్టర్స్ సినిమాలతో అలరిస్తున్న టాలీవుడ్ లక్కీ చార్మ్ సంయుక్త తొలిసారిగా ఫీమేల్ సెంట్రిక్ మూవీ చేస్తున్నారు. 'సామజవరగమన, ఊరు పేరు భైరవకోన' వంటి సెన్సేషనల్ హిట్ చిత్రాలను అందించిన సక్సెస్ ఫుల్ ప్రొడ్యూసర్ రాజేష్ దండా నిర్మించనున్న ఈ చిత్రానికి యోగేష్ కెఎంసి దర్శకుడు. మాగంటి పిక్చర్స్‌తో కలిసి హాస్య మూవీస్ ప్రొడక్షన్ నంబర్ 6గా తెరకెక్కనున్న ఈ చిత్రాన్ని సంయుక్తనే సమర్పిస్తోంది. బుధవారం రామానాయుడు స్టూడియోస్‌లో పలువురు ప్రత్యేక అతిథుల సమక్షంలో ఈ సినిమా పూజా కార్యక్రమాలతో గ్రాండ్‌గా ప్రారంభమైంది.

Edited, Printed Published & Owned by KUKKLA RAJU, Printed at: VARNITHA PRINTING PRESS, 6 49/99, BEEDI WORKS COLONY, ADLOOR, KAMAREDDY DISTRICT 503111. TELANGANA STATE, Published at 3 22/76, ANNARAM VILLAGE, RAMAREDDY MANDAL, KAMAREDDY DISTRICT 503144, TELANGANA STATE, EDITOR: KUKKLA RAJU. RNI NO TELTEL/2022/82307 Cell: 9032191112 Email: telanganakeratamnewspaper@gmail.com https://telanganakeratam.net